



# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:20 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం14 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


# బ్రిక్స్ సదస్సు ముగింపు.

ప్రపంచ నేతలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీలో విజయవంతంగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

సహకారంతోనే సవాళ్లను ఎదుర్కోవాలని

సభ్య దేశాలకు ప్రధాని మోదీ పిలుపు

తదుపరి బ్రిక్స్ సదస్సుకు చైనా ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ప్రకటన




దిల్లీ:ప్రపంచవ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడుతూ, మానవాళి సమగ్ర వికాసం కోసం బ్రిక్స్ దేశాలు నిరంతరం శ్రమిస్తున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. భిన్నత్వంలో ఏకత్వమే బ్రిక్స్ దేశాల అసలైన బలమని ఆయన అభివర్ణించారు. ఇటీవల ఢిల్లీ వేదికగా జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సభ్య దేశాలన్నింటి మధ్య పరస్పర సహకారం మరింత బలపడాలని, సమిష్టి కృషితోనే సమిష్టి ప్రయోజనాలు నెరవేరుతాయని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య నిరంతరం ఘర్షణలు పెరుగుతుండటం పట్ల ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాలు మరియు అంతర్గత ఘర్షణల వల్ల అమాయక సామాన్యుల జీవితాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఈ ఘర్షణల ప్రభావం అంతర్జాతీయంగా ఉంటోందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మహమ్మారులు, ప్రకృతి విపత్తులు మరియు గ్లోబల్ సప్లై చైన్ లో ఏర్పడుతున్న అంతరాయాలను వివరాలు2లో..

ఆర్య వైశ్యుల ఆత్మగౌరవం

## గొప్పదన్న సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ మిగులు బడ్జెట్‌కు

రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి

రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి

తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం



హైదరాబాద్:ఆర్యవైశ్యులు సౌమ్యులు.. ఆత్మాభిమానం ఎక్కువగా ఉన్నవాళ్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదరికంలో ఉన్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడరన్నారు. కష్టాలు, బాధలు ఉన్నా.. సమాజంలో గౌరవంగా ఆర్యవైశ్యులు ప్రాధాన్యత ఇస్తారని చెప్పారుగ్రామాల్లో ఆర్యవైశ్యుల సేవలు .గ్రామంలో ఎవరైనా పేదరికంలో వివరాలు2లో..

## టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల..



- మంత్రి నారా లోకేశ్ ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జూన్ 2026 ఫలితాలు విడుదల
- ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల్లో 51%, సాధారణ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫలితాలను తెలుసుకునే అవకాశం
- ఉత్తీర్ణులైన వారికి శుభాకాంక్షలు, అర్హత సాధించని వారికి ధైర్యం చెప్పిన లోకేశ్

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవా ర్త. ఏపీ టెట్-2026 జూన్ కు సంబంధించిన ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఈ పరీక్షలో ఇన్-సర్వీ స్ ఉపాధ్యాయులు 51 శాతం ఉత్తీర్ణత సాధించగా, సాధారణ అభ్యర్థులు 47 శాతం ఉతీ _ర్ణత సాధిం చినట్లు ఆయన వెల్లడించారు.ఈ సం దర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినం దనలు వివరాలు2లో..

తెన్‌కాశిలో తప్పిన

## ఘోరప్రమాదం...



తెన్‌కాశి: తమిళనాడులోని తెన్‌కాశిలో ఆదివారం ఘోర ప్రమాదం తప్పింది. తెన్‌కాశి నుంచి తిరునెల్వేలిక వెళ్తున్న ప్రభుత్వ బస్సు వెట్టైక్కారన్‌కులం సమీపంలో వంతెన రక్షణ గోడను ఢీకొని అలుతకన్ని నదిలోపడింది. కాలు వలో నీళ్లు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు లో 30 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. స్థానికుల వివరాలు2లో..

## ముగిసిన భారత్ పర్యటన.. చైనాకు జిన్‌పింగ్



న్యూఢిల్లీ: భారత్ లో చైనా అధ్యక్షుడు షీ జెన్ పింగ్ పర్యటన ముగిసింది. చైనా అధ్యక్షుడు జిన్ పింగ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీతో జిన్ పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సుమారు 45 నిమిషాల పాటు ప్రధాని మోదీ- షీ జిన్ పింగ్ మధ్య చర్చలు జరిగాయి. భారీ ప్రతినిధి బృందంతో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి.ఢిల్లీలోని భారత మండలంలో రెండో రోజు బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు-2026) కొనసాగుతోంది. 21 మంది దేశాధినేతలు, అంతర్జాయ వివరాలు2లో..

## కాంగ్రెస్‌ను వీడను.. ప్రచారానికి కొండా చెక్!



వరంగల్: కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ(ఖశీఅఱు ాబతీవసిష్ఠు) తెరదించారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారమని కొట్టిపారేశారు. ఆదివారం భర్త కొండా మురళితో కలిసి కార్యకర్తలు, మద్దతుదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాము కాంగ్రెస్‌లోనే పుట్టి, పెరిగామని.. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని తెలిపారు. మంత్రి పదవి కోల్పోవడంపై వ్యక్తిగతంగా బాధ లేదని, అయితే తొలగింపునకు కారణం చెప్పకపోవడం వివరాలు2లో..

గజరాజుల సంరక్షణకు

## మరింత ప్రాధాన్యత ఇవ్వాలి



అమరావతి:అడవుల సంరక్షణతో పాటు వన్యప్రాణుల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆదివారం నాగబాబు సందర్శించారు. పర్యటనలో భాగంగా గుచ్చిమి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రావి, వేప మొక్కలను నాటారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రతి ప్రదేశంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు. పచ్చదనం వివరాలు2లో..

అల్పపీడన ప్రభావంతో

## పలుచోట్ల వర్షాలు

- నేడు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు



అమరావతి: మధ్యప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర విదర్భ ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరాలు2లో..

అటవీ సిబ్బందిపై దాడికి

## కఠిన చర్యలు



2 లో

# పిడుగుపాటు విషాదం...

- పిడుగుపాటుతో నలుగురు మృతి.. సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఉరుముల శబ్దానికి ఇద్దరు, పిడుగుపాటుకు మరో ఇద్దరు మృతి
- పండుగపూట విషాదం జరగడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన



పల్నాడు జిల్లా:పిడుగుపాటుకు గురై నలుగురు వ్యక్తులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగపూట నాలుగు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొనడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారిని ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.అసలేం జరిగింది?పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రకృతి బీభత్సంలో పిడుగులు పడి వేర్వేరు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు వివరాలు2లో..

### జావా సముద్రంలో
# మిస్సింగ్.. నౌక ఏమైంది..?

ఇండోనేషియా వద్ద జావా సముద్రంలో 240 మందితో ప్రయాణిస్తున్న నౌక గల్లంతైంది. తూర్పు జావా నుంచి కాళీమంతన్‌కు వెళ్తున్న 'విర్గో ట్రాన్స్‌పోర్ట్ 8' నౌక.. సురబాయ్ నుంచి బయల్దేరిన తర్వాత ఒక్కసారిగా కమ్యూనికేషన్ కోల్పోయింది. చివరిసారిగా బంజార్‌మసన్‌కు 148 కిలోమీటర్ల దూరంలో నౌకతో సంబంధాలు ఏర్పడ్డాయి. ఆదివారం ఉదయం నుంచి స్థానిక అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. నౌక ప్రయాణిస్తున్న ప్రాంతంలో ప్రతికూల వాతావరణం ఉన్నట్లు చివరి కమ్యూనికేషన్‌లో తెలిసింది.

# బ్రిక్స్ సదస్సు ముగింపు.

మొదటి పేజీ తరువాయి

అన్ని దేశాలు కలిసికట్టుగా అధిగమించాలని సూచించారు. కొత్త తరహా సాంకేతిక ఆవిష్కరణలను సకాలంలో అందిపుచ్చుకోవడం ఎంతైనా అవసరమని, భవిష్యత్ సవాళ్లను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారానే ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని మోడీ పేర్కొన్నారుముఖ్యంగా విపత్తులను ముందస్తుగా అంచనా వేసేందుకు వీలుగా 'బ్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్' ఏర్పాటు చేయడంపై పూర్తి ఏకాభిప్రాయం కుదిరినట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. దీనికి సంబంధించి విపత్తు హెచ్చరికల జారీ కోసం ప్రత్యేక మార్గదర్శకాలను కూడా రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సరికొత్త వ్యవస్థ ద్వారా రాబోయే రోజుల్లో ఆపదలను ముందే పసిగట్టి కోట్లాది ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవడానికి వీలవుతుందని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## అల్పపీడన ప్రభావంతో పలుచోట్ల వర్షాలు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో రాజస్థాన్, గుజరాత్ మీదుగా పశ్చిమ, వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం (14న) మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, ఎన్ టిఆర్, గుంటూరు, పల్నాడు, మార్కాపురం, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. పిడుగులు పడే సమయంలో ప్రజలు చెట్ల కింద, హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని సూచించారు. అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా మెట్టక్కివలసలో 34.1 మిల్లీమీటర్లు, తూర్పుగోదావరి జిల్లా ఉంద్రాజవరంలో 33 మిల్లీ మీటర్లు, నర్సన్నపేటలో 32.2 మిల్లీ మీటర్లు, విజయనగరం జిల్లా మల్లంపేటలో 31.2 మిల్లీ మీటర్లు, శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 31 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ?

# పిడుగుపాటు విషాదం

మొదటి పేజీ తరువాయి

అలుముకున్నాయి.మృతుల వివరాలు.నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తలపనేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. ఆ తీవ్రమైన శబ్దానికి భయపడి గుండెపోటుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా, కాకాని శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మేకల వెంకాయమ్మ (60) కూడా తన ఇంటి వద్ద పిడుగు పడిన భారీ శబ్దానికి గుండె ఆగి మరణించారుమరో రెండు ఘటనల్లో, పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యాకలవారిపాలెంకు చెందిన మరో రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు నేరుగా గురై ప్రాణాలు విడిచారు. పొలాల్లో పనుల్లో ఉన్న సమయంలో ఈ దుర్ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ పిడుగుల కారణంగా రెండు వేర్వేరు గ్రామాల్లో మూడు ఆటోలు, పలు కొబ్బరి, మామిడి చెట్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

# టెట్-2026
# జూన్ ఫలితాలు విడుదల..

తెలిపారు. "ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తమ అకడమిక్ నైపుణ్యాన్ని, నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. మీ కృషి, అంకితభావం ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన ప్రశంసించారుఅదే సమయంలో, ఈసారి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "విజయం అనేది ఒక గమ్యం కాదు, అదొక ప్రయాణం. కాబట్టి పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉండండి" అని వారికి ధైర్యం చెప్పారు. లక్ష్యసాధన కోసం కృషి కొనసాగించాలని సూచించారు.టెట్ ఫలితాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఖజ్ఞ్‌వ్.ఖజూ‌ఎటం౦.ఱఆ ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు, అభ్యర్థుల సౌలభ్యం కోసం 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను పొందే సదుపాయాన్ని కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి ఫలితాలను సులభంగా చూసుకోవచ్చు. ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఈ ఫలితాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

# అటవీ సిబ్బందిపై దాడికి కఠిన చర్యలు

అమరావతి : ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో అటవీ సిబ్బంది గాయపడిన ఘటనపై రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రొంపిచెర్ల మండలం బొమ్మాయిగారిపల్లి సమీపంలో 'ఆపరేషన్ అరణ్య'లో భాగంగా విధులు నిర్వహిస్తోన్న అటవీ సిబ్బంది వాహనాన్ని ఎర్రచందనం స్మగ్లర్లు ఢీకొట్టిన ఘటనను ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా తీవ్రంగా పరిగణించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అటవీ శాఖ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె ప్రకాష్‌కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి రెడ్డి ప్రసాద్, కె ప్రతాప్, అటవీ సిబ్బంది వాహన డ్రైవర్ చరణ్ గాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం వారు ప్రమాదం నుంచి బయటపడి చికిత్స పొందుతున్నట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని, చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. సిబ్బంది పూర్తిగా కోలుకునే వరకు అటవీ ముఖ్య సంరక్షణాధికారి (పిసిసిఎఫ్) పర్యవేక్షించాలని ఆదేశించారు. 'ఆపరేషన్ అరణ్య'లో భాగంగా ప్రాణాలకు తెగించి ఇద్దరు నిందితులను అటవీ సిబ్బంది అదుపులోకి తీసుకోవడాన్ని అభినందించారు. వారి నుంచి



ఎర్రచందనం దుంగలు, తూకం యంత్రం, రంపం బ్లేడ్, గొడ్డళ్లు, అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంపై ప్రశంసలు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అక్రమ రవాణా ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులను త్వరగా పట్టుకోవాలని రెడ్ శాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులను ఆదేశించారు.

# గజరాజుల సంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలి



మొదటి పేజీ తరువాయి

పెంపుతోపాటు అటవీ పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.అనంతరం ఏనుగుల సంరక్షణ కేంద్రంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను నాగబాబు సమీక్షించారు. అడవి ఏనుగుల సంచా రం, వాటి కదలికలను క్షేత్రస్థాయిలో ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారనే విషయాలను ఏనుగుల ట్రాకర్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వన్యప్రాణులు-- మానవుల మధ్య ఘర్షణలను తగ్గించేందుకు అటవీ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలను పార్వతీపురం డీఎఫ్ఓ ఎస్. వెంకటేష్, ఎఫ్ఆర్ఓ తదితర అధికారులు మ్యాప్ సహాయంతో నాగబాబుకు వివరించారు. ఏనుగులు సంచరించే అటవీ ప్రాంతాల్లో నెలకొన్న కఠినమైన భౌగోళిక పరిస్థితులు, వాటి కదలికలను పర్యవేక్షించ డంలో ఎదురవుతున్న ఇబ్బందులు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధికారులు వివరించారు. ఏనుగుల సంరక్షణతో పాటు సమీప ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది చేస్తున్న క్షేత్ర స్థాయి కృషిని నాగబాబు అభినందించారు.మానవ--వన్యప్రాణి ఘర్షణలను మరింత సమర్థవంతంగా నివారించేందుకు పటిష్టమైన చర్యలు కొనసాగించాలని సూచించారు.అనంతరం గుచ్చిమి సంరక్షణ కేంద్రంలోని జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను నాగబాబు పరిశీలించారు. వాటి మావటిలతోపాటు పశు వైద్యుడిని కలిసి ఏనుగుల ఆరోగ్య పరిస్థితి, సంరక్షణ, ఆహార విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలు సుకున్నారు.అనంతరం నాగబాబు జయంత్, అభిమన్యు ఏనుగులకు రాగి, స్వీట్ కార్న్, చెరకు, బెల్లం వంటి ఆహారాన్ని స్వయంగా తినిపించారు. ఏనుగుల సంరక్షణ కేంద్రంలో వాటికి అందుతున్న వసతులు, ఆరోగ్య పరిరక్షణ చర్య లను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు, వన్యప్రాణుల సంరక్షణ,మానవ--వన్యప్రాణి ఘర్షణల నివారణకు సమన్వయంతో పనిచే యాల్సిన అవసరాన్ని నాగబాబు అధికారులకు సూచించారు.

# ఓటర్ల జాబితా పనుల్లో జిల్లాల మధ్య భారీ వ్యత్యాసం



అమరావతి: రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెండెన్సీ కొనసాగుతోంది. ఇతర కేటగిరీకి చెందిన 3.27 కోట్ల మంది ఎలక్టర్లలో 2.84 కోట్ల మందిని ఫైనల్‌కు పార్క్ చేయగా, మరో 42 లక్షల మంది పెండింగ్‌లో ఉన్నారు. మొత్తం పెండెన్సీ 12.87 శాతంగా ఉంది. ఫొటో నాణ్యత పరిశీలనలో బిఎల్ఒల స్థాయిలో 73 లక్షలు, ఇఆర్ఒల స్థాయిలో 95 లక్షల ఫొటోలు పెండింగ్‌లో ఉండటం సవరణ ప్రక్రియలో జాప్యాన్ని స్పష్టం చేస్తోంది. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారంలోనూ వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఫొటో నాణ్యత పరిశీలనలో భాగంగా ఈనెల13 నాటికి 2.83 కోట్ల ఫొటోలు అప్‌డేట్ అయ్యాయి. వీటిలో 2.10 కోట్ల ఫొటోలను బిఎల్ఒలు ఆమోదించారు. 73 లక్షల ఫొటోలు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో బిఎల్ఒల స్థాయిలో 25.85 శాతం పెండెన్సీ నమోదైంది. ఈ ప్రక్రియలో గుంటూరు, పోలవరం, పశ్చిమగోదావరి, కాకినాడ జిల్లాలు మెరుగ్గా పనిచేస్తున్నాయి. విశాఖపట్నం, తిరుపతి, శ్రీసత్యసాయి, ఎన్‌టిఆర్, చిత్తూరు జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారంలోనూ పెండెన్సీ కొనసాగుతోంది. ఫారం-6కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 2.32 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో వైఎస్సార్ జిల్లాలో 22,443, నెల్లూరులో 21,104, తిరుపతిలో 14,250, ప్రకాశంలో 14,104, నంద్యాలలో 11,490 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఫారం-7కు సంబంధించి 8,341, ఫారం-8కు సంబంధించి 1.38 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సెప్టెంబరు 13 నాటి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

# ఆర్య వైశ్యుల ఆత్మగౌరవం గొప్పదన్న సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఉంటే.. కనీసం తినడానికి అప్పు ఇచ్చే వారు ఆర్యవైశ్యులేనని రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా.. మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులేనని పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రధానంగా రెండు వృత్తులే ఉన్నాయని.. అవి వ్యవసాయం, వ్యాపారం అని సీఎం వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించేవారని గుర్తుచేశారురోశయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం..తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పడిందంటే.. అందుకు ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్య కీలక కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారుతాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడుతున్న సమయంలో రోశయ్య తనను పిలిచి.. ఆవేశం తగ్గించుకుని, అనుభవంతో ముందుకు వెళ్తే రాజకీయాల్లో పైకి వస్తావని ఆశీర్వదించారని గుర్తుచేశారు. తనను ముందుగా గుర్తించింది రోశయ్యేనని చెప్పారు. రోశయ్య విమర్శలు చేయకుండా.. చురకలు వేస్తూ తనదైన శైలిలో మాట్లాడేవారని అన్నారు. ఆయన గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారుప్రపంచస్థాయి నాయకుడు మహాత్మా గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ గాంధీ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణమన్నారు. పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని.. దేశ సమగ్రత కోసం గాంధీ ప్రాణత్యాగం చేస్తే.. ఆంధ్రప్రదేశ్ కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు అర్పించారని చెప్పారు.ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం సీఎం అన్నారు. ఆర్యవైశ్యుల పట్ల తమ ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. పేద ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం పూర్తిస్థాయిలో ఉపయోగపడాలని.. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. తాను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తానని సీఎం స్పష్టం చేశారు. ఆర్యవైశ్యులు కలిసి ఉంటేనే బలం ఉంటుందని.. ఒక్కతాటిపై నడిస్తేనే ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చామని.. కొడంగల్‌లోని ఓ మున్సిపాలిటీలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చైర్మన్ పదవి ఇచ్చామని చెప్పారు.

## ముగిసిన భారత్ పర్యటన.. చైనాకు జిన్‌పింగ్

మొదటి పేజీ తరువాయి

సంస్థల ప్రతినిధుల హాజరయ్యారు. వివిధ అంశాలపై బ్రిక్స్ దేశాలతో భారత్ కీలక ఒప్పందాలు చేసుకుందని ప్రధాని వెల్లడించారు. బ్రిక్స్ (దీ=×జూ) సమావేశం కోసం వచ్చిన షీ జిన్‌పింగ్, మోదీతో కేవలం ఒక ద్వైపాక్షిక సమావేశంలో మాత్రమే పాల్గొని, ఆ తర్వాత ప్రత్యేక విందు కార్యక్రమానికి హాజరుకాకుండానే చైనాకు తిరిగి వెళ్లిపోవడం చర్చనీయాంశం అయింది.

# కాంగ్రెస్‌ను వీడను.. ప్రచారానికి కొండా చెక్!

మొదటి పేజీ తరువాయి

ఆవేదన కలిగించిందన్నారు. తనకు అధిష్ఠానం నుంచి ఫోన్లు వచ్చాయని, పార్టీ వీడేది లేదని స్పష్టం చేసినట్లు చెప్పారు. త్వరలో తన భర్త కొండా మురళికి పదవి ఇస్తామనే సంకేతాలు వచ్చాయని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి గెలిచి మళ్లీ మంత్రిగా వస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## తెన్‌కాశిలో తప్పిన ఘోరప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

గసమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రక్షణ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు గాయపడగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తక్షణమే చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



అమరావతి : వర్షాల నేపథ్యంలో అంటువ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, టైఫాయిడ్, నీరు--ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. కేసులు పెరుగుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మలేరియా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లల నిర్మూలనను ముమ్మరం చేయాలని వెల్లడించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించే కార్యక్రమం (డ్రైడే)ను సమర్థంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదల ప్రాంతాలను తొలగించాలని పేర్కొన్నారు. జిల్లాల నుంచి వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరిస్థితి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పారిశుద్ధ్య, దోమల నియంత్రణ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. కేసుల రిపోర్టింగ్ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు ఇతర చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసులు కేసులు నమోదు పరిమితికి మించి పెరుగుతున్నప్పుడు వెంటనే అలర్టులు అన్ని స్థాయిలోని వారికి వచ్చేలా వ్యవస్థను రూపొందించుకోవాలని పేర్కొన్నారపెరిగిన డెంగ్యూ, మలేరియా కేసులురాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా కేసులు పెరిగాయని వెల్లడించారు. ఆగస్టు 30 నాటికి రాష్ట్రంలో 1,475 డెంగ్యూ కేసులు, మలేరియా కేసులు 7,895 నమోదయ్యాయని తెలిపారు. డెంగ్యూ గతేడాది 1410 కేసులు నమోదయ్యాయని, గతేడాది పోలిస్తే 4.6శాతం పెరిగాయని పేర్కొన్నారు. మలేరియా గతేడాది 6,172 కేసులు నమోదవ్వగా ప్రస్తుతం 6172 కేసులు ఉన్నాయని ,గతేడాది కంటే 27.9శాతం పెరిగాయని వివరించారు. అల్లూరి సీతారామరాజు, పోలవరం, విజయనగరం ప్రాంతాల్లో మలేరియా కేసులు కాస్త పెరిగాయని వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో దోమల నివారణ, దోమల పిల్లలను తొలగించడం, జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు చేయడం వంటి చర్యలను పెంచుతునట్లు వివరించారుస్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక దృష్టి?ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 941 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయని తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేసులు 13 నుంచి 44కు, పార్వతీపురం మన్యం జిల్లాలో 15 నుంచి 47కు పెరిగాయని వెల్లడించారు.అటవీ ప్రాంతాల సమీపంలో జ్వరంతో బాధపడుతున్న వారికి త్వరగా పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స అందేలా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో తాగునీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధుల కేసులు గతేడాది 34 ఉండగా, ఈ ఏడాది 408కు పెరిగాయని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఈ ఏడాది టైఫాయిడ్ కేసుల కాస్త ఎక్కువగా నమోదయ్యాయని, దీంతో తాగునీటి వనరులను అధికారులు పరిశీలించనున్నారని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు ఆహారం ద్వారా వచ్చే వ్యాధులకు సంబంధించిన 930 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.

## పర్యావరణ పరిరక్షణే మనందరి బాధ్యత -- మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

ప్రకృతిని రక్షించుకుంటూ, పర్యావరణానికి హాని కలగకుండా పండుగలను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రసాయనాలతో కూడిన విగ్రహాల వల్ల నీరు, నేల కాలుష్యం బారిన పడుతున్నాయి. దీనిని నివారించడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు.

కాలుష్య రహిత పండుగ: పర్యావరణాన్ని కాపాడుకోవడానికి రసాయన విగ్రహాలకు స్వస్తి చెప్పి, కేవలం మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజల ఆకాంక్ష: రసాయనాలతో కూడిన రంగులు వాడకుండా, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా కేవలం మట్టితో చేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని ప్రజలు భావిస్తున్నారు.

అధికారుల, ప్రజల భాగస్వామ్యం: పర్యావరణ హితమైన



మట్టి వినాయక ప్రతిమల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించాలని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

## వినాయక చవితి వేడుకల్లో శాంతిభద్రతలు.. డీజీపీ ప్రత్యేక ఆదేశాలు, పకడ్బందీ బందోబస్తు!


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

రాష్ట్రంలోని 28 జిల్లాలలో రేపు రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, కొట్లాటలు జరగకుండా రాష్ట్ర డిజిపి ప్రత్యేక అనుమతులు మరియు ఆదేశాల మేరకు పకడ్బందీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ?ప్రస్తుతం ఎన్నికల వాతావరణం వేడెక్కిన తరుణంలో, పండుగ మండపాల వద్ద రాజకీయ పార్టీల పేరుతో ఏవైనా ఘర్షణలు చెలరేగే అవకాశం ఉందని డీజీపీ యంత్రాంగం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న వేళ, ఏ పార్టీకి చెందిన వారైనా సరే మండపాల వద్ద రాజకీయ గొడవలకు దిగితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎక్కడైనా గొడవలు లేదా కొట్లాటలకు పాల్పడితే వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి, నిందితులను కఠినంగా అణచివేసి



పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులను అప్రమత్తం చేశారు. మరోవైపు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని మరియు పర్యావరణ హితంగా వేడుకలు జరుపుకోవాలని డీజీపీ కార్యాలయం తరపున ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది.

## విజయవాడ పటమట పోలీస్ స్టేషన్‌లోకి వర్షపు నీరు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

విజయవాడలోని పటమట పోలీస్ స్టేషన్‌లోకి భారీగా వర్షపు నీరు చేరడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది నగర అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్‌కే రక్షణ లేని పరిస్థితి ఏర్పడటంతో, సామాన్య ప్రజల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతికూల వాతావరణంలో అత్యవసర సేవలు అందించాల్సిన స్టేషనే ముంపునకు గురికావడం స్థానిక పురపాలక వర్గాల వైఫల్యంపై రాజకీయ విమర్శలకు దారితీస్తోంది.

## గాలి నుంచి కరెంట్ ఎలా తయారవుతుంది తెలుసా?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

విద్యుత్ అవసరాల కోసం బొగ్గు, చమురు వంటి సంప్రదాయ ఇంధనాలపై ఆధారపడకుండా, గాలి నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే పవన విద్యుత్ ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోంది. విండ్ టర్బైన్ల ద్వారా గాలి కదలిక శక్తిని యాంత్రిక శక్తిగా మారుస్తారు.

ఈ శక్తి జనరేటర్‌కు చేరి విద్యుత్ శక్తిగా మారుతుంది. ఈ కరెంట్ను ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా వోల్టేజ్ పెంచి గ్రిడ్‌కు, అక్కడి నుంచి ఇళ్లకు సరఫరా చేస్తారు. ఇది పర్యావరణహితమైన, కాలుష్య రహితమైన పునరుత్పాదక శక్తి మార్గం.



## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ఒకరు మృతి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎండపల్లి సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవేపై శనివారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుంచి విజయనగరం వెళ్తున్న జగన్ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు క్లీనర్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న మరో 24 మంది ప్రయాణీకులు గాయపడగా.. వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషాధకరంగా మరియు విషమంగా ఉన్నట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు.

## బీసీలపై ప్రభుత్వానికి ఇప్పుడే కపట ప్రేమ గుర్తుకొచ్చిందా?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 3 లేదా 4వ తేదీలలో నోటిఫికేషన్ జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్న వేళ, రాజకీయ వర్గాల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల వేళ రాజకీయ పార్టీల తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇన్ని రోజులు ప్రభుత్వానికి, పాలకులకు బీసీ రిజర్వేషన్ల అంశం ఎందుకు గుర్తురాలేదని తీవ్రమైన ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ?ఎన్నికల సమయం దగ్గర పడుతుండటం, ఓట్ల వేటలో గెలవడం కోసం మాత్రమే ఇప్పుడు హడావుడిగా బీసీల సంక్షేమం, రిజర్వేషన్ల అంశం తెరపైకి తెస్తున్నారని విశ్లేషకులు మండిపడుతున్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి, ఓట్లు దండుకోవడానికి మాత్రమే బీసీల పట్ల ఈ రకమైన హఠాత్ప్రేమ చూపిస్తున్నారే తప్ప, చిత్తశుద్ధితో కాదు అని స్పష్టమవుతోంది. ఎన్నికల ప్రచారం ముగిసి,



ఓట్లు దండుకునే సమయానికి మాత్రమే బీసీల అవసరం గుర్తుకు వస్తుందా అని ప్రజలు నిలదీస్తున్నారు. బీసీల అభివృద్ధిపై పాలకులకు ఉన్నది అసలు ప్రేమ కాదని, కేవలం కపట ప్రేమ మాత్రమేనని ఈ పరిణామాలు మరోసారి రుజువు చేస్తున్నాయని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 18 మంది చిన్నారులకు గుండెకు పునర్జన్మ లండన్ వైద్యుడు రమణారావు దన్నపునేని సేవలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశంసలు

**నిమ్స్‌లో ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు.. చిన్నారుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలత**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

చిన్నారులకు గుండె శస్త్ర చికిత్స అమలు కు కార్యరూపం చేపట్టే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కి సూచించిన సీఎం.

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యుడు రమణారావు దన్నపునేని సేవలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. లండన్‌లో వైద్య వృత్తిని కొనసాగిస్తున్న రమణారావు తన వైద్య బృందంతో కలిసి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో తాజాగా 18 మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,సలహాదారు, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సుదర్శన్ రెడ్డితో కలిసి లండన్ నుంచి వచ్చిన వైద్య బృందంతో సమావేశమై చిన్నారుల వైద్య సేవలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

జగిత్యాల జిల్లాకు చెందిన రమణారావు దన్నపునేని గత ఏడేళ్లుగా 'లిటిల్ హార్ట్ ఫౌండేషన్' ద్వారా గుండె వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. లండన్ నుంచి పదిమంది వైద్య నిపుణులు, సిస్టర్లతో కూడిన బృందాన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చి నిమ్స్ ఆస్పత్రుల్లో కిమ్స్ ఆసుపత్రులలో ఇప్పటివరకు సుమారు 200 మంది చిన్నారులకు గుండెకు సంబంధించిన పరీక్షలు చేసి 18 మందికి



శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు వివరించారు.

ఈ విడతలో గత ఆరు రోజులుగా నిమ్స్‌లో సుమారు 200 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో అవసరమైన 18 మందిని గుర్తించి గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అందులో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి చేశారని తెలిపారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో చిన్నారులకు గుండె శస్త్రచికిత్స చేయించాలంటే సుమారు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంతటి భారీ వ్యయాన్ని భరించలేని నిరుపేద కుటుంబాలకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు.

చిన్నారుల ప్రాణాలను కాపాడటంతో పాటు వారి కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు నిమ్స్‌లో ఇటువంటి గుండె శస్త్రచికిత్సలు మరింత విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

శనివారం నిమ్స్ చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ అమరేశ్వరరావు, రమణారావు దన్నపునేని, ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డితో సుమారు గంటన్నర పాటు సమావేశమై చిన్నారుల గుండె వైద్యానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

సమావేశంలో చర్చించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. చిన్నారుల గుండె వ్యాధులకు సంబంధించి నిమ్స్‌లో , టిమ్స్ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు.

తాజాగా శస్త్రచికిత్సలు చేయించుకున్న 18 మంది చిన్నారుల్లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన ఇద్దరు దళిత చిన్నారులు కూడా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. వారి గుండె ఆపరేషన్ల కోసం ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున 3 కోట్ల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.

రమణారావు దన్నపునేని తన సొంత ఖర్చులతో లండన్, అమెరికా తదితర దేశాల నుంచి వైద్య నిపుణుల బృందాన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చి నిరుపేద చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.

డబ్బు లేక వైద్యం అందక చిన్నారుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా, వారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రమణారావు చేస్తున్న సేవలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

నిరుపేద చిన్నారులకు గుండెకు సంబంధించిన అత్యాధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, నిమ్స్ వైద్య బృందం, రమణారావు దన్నపునేని, ఆయన వైద్య బృందానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొని ప్రజలకు మట్టి విగ్రహాల వినియోగం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు, అనంతరం విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కౌన్సిలర్ రాకేష్ నాయక్, తురగా శ్రీధర్ రెడ్డి అందే భూమన్న బత్తిని నాగరాజు సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు.

వినాయక చవితి మనందరికీ ఎంతో పవిత్రమైన పండుగ. విఘ్నాలను తొలగించే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో పాటు, ఆయన పూజ ద్వారా మన సమాజానికి ఒక మంచి సందేశాన్ని కూడా అందిద్దాం. భక్తితో పాటు బాధ్యతను కలుపుకొని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.

మన పూర్వీకులు ప్రకృతితో మమేకమై పండుగలను జరుపుకునేవారు. మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి పూజించి, అనంతరం అదే మట్టిని ప్రకృతిలో కలిపేవారు. కానీ నేడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు, ప్లాస్టిక్ వంటి పదార్థాలతో తయారయ్యే విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు, నదులు, ఇతర నీటి వనరులు కలుషితమవుతున్నాయి. దీనివల్ల చేపలు, జలచరాలు, నీటి మొక్కలకు నష్టం కలుగుతోంది.

అందుకే ఈ వినాయక చవితికి మనమంతా ఒక మంచి నిర్ణయం తీసుకుందాం.

మట్టి వినాయకుడినే పూజిద్దాం.సహజ రంగులతో తయారైన విగ్రహాలను ప్రోత్సహిద్దాం. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం. చెరువులు, కుంటలు, నీటి వనరులను కాపాడుకుందాం.మన కల్వకుర్తిని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచుదాం.

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో చెరువులు, కుంటలు, వ్యవసాయ భూములు మన జీవనానికి ఆధారం. నీటిని కాపాడటం అంటే మన రైతులను,



మన వ్యవసాయాన్ని, మన భవిష్యత్ తరాలను కాపాడటమే. పండుగ పేరుతో మన నీటి వనరులకు నష్టం కలిగించడం మన సంస్కృతికి తగదు.

వినాయక చవితి సందర్భంగా యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో మట్టి వినాయకుడి ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి. వినాయక మండపాల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. పూజా సామగ్రి, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను నీటి వనరుల్లో వేయకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.

పండుగ అంటే కేవలం సంబరాలు కాదు... సమాజం పట్ల మన బాధ్యతను గుర్తు చేసుకునే సందర్భం కూడా.

మన పిల్లలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే నేడు మనం మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మనం మట్టి వినాయకుడిని పూజిస్తే అది కేవలం ఒక విగ్రహాన్ని ఎంచుకోవడం కాదు; ప్రకృతిని గౌరవిస్తున్నామని, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను నిర్వర్తిస్తున్నామని చెప్పే గొప్ప సందేశం.

కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ సామాజిక బాధ్యతకు, ప్రజా సంక్షేమానికి ముందుండే ప్రజలు. అదే స్ఫూర్తితో ఈసారి వినాయక చవితిని పర్యావరణహిత వినాయక చవితిగాలి జరుపుకుందాం.

ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠిద్దాం. ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నాంది పలుకుదాం. మన చెరువులను కాపాడుకుందాం. మన ఊళ్లను పరిశుభ్రంగా ఉంచుకుందాం. మన కల్వకుర్తిని పచ్చని కల్వకుర్తిగా తీర్చిదిద్దే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

వినాయకుడి ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి.ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రతి రైతు కుటుంబంలో సంతోషం, ప్రతి గ్రామంలో అభివృద్ధి వెల్లివిరియాలి.

మట్టి వినాయకుడిని పూజిద్దాం--పర్యావరణాన్ని కాపాడుకుందాం!మన పండుగను కాపాడుకుందాం--మన ప్రకృతిని కాపాడుకుందాం!మన కల్వకుర్తిని పరిశుభ్రంగా, పచ్చగా తీర్చిదిద్దుకుందాం!

గోలి శ్రీనివాస్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్
కల్వకుర్తి నియోజకవర్గం

## పద్మ చక్ర అవార్డు అందుకున్న అంతర్గాం కు చెందిన ఎల్లాల సరిత గోపాల్ రెడ్డిలను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన యేల్లాల సరిత గోపాల్ రెడ్డి గార్ల శ్రీ లలిత ఆల్టర్నేటివ్ థెరపీ సెంటర్ ద్వారా ప్రజలకు శారీరక మానసిక మందులు లేని వైద్య విధానాన్ని అనుసరిస్తూ వారు చేస్తున్న సామాజిక సేవలకు గాను గుర్తింపుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో మాజీ మంత్రి బాబు మోహన్ మాజీమంత్రి వేణుగోపాల చారి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గార్ల చేతుల మీదుగా పద్మ చక్ర అవార్డును అందుకున్న సందర్భంగా ఈరోజు ఎల్లాల



సరిత గోపాల్ రెడ్డి గార్లను వారి స్వగృహం అంతర్గాం గ్రామంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కంచుకోటలపై జనసేన, బీజేపీ ఫోకస్?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఏపీలో స్థానిక ఎన్నికల వేడి తారాస్థాయికి రాజకుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే అధికార కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటుపై తీవ్ర చర్చలు జరుగుతున్నాయి.ముఖ్యంగా జనసేన, బీజేపీ పార్టీలు మేజర్ మేయర్ సీట్లపై గట్టిగా దృష్టి సారించాయి. విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి, ఏలూరు వంటి కీలక స్థానాలను జనసేన ఆశిస్తుండగా... గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం మేయర్ సీట్లను బీజేపీ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.
ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి, సీఎం చంద్రబాబు విమర్శలు వంటి పలు కారణాల వల్ల కూటమిలో బేరసారాల




సామర్థ్యం మరింత పెరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తిరుమలలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ.. రేపు ధ్వజారోహణం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిగా పూర్తయ్యాయి. ఈ నెల 14వ తేదీన అంకురార్పణ, ధ్వజారోహణంతో ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి.
ఈ నెల 23వ తేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు, అలాగే సాయంత్రం 7 గంటలకు ప్రత్యేకంగా వాహనసేవలు నిర్వహించనున్నారు. ముఖ్యమైన తేదీలను గమనిస్తే... 19వ తేదీ రాత్రి గరుడసేవ, 20వ తేదీ స్వర్ణరథోత్సవం, 22వ తేదీ రథోత్సవం మరియు అశ్వవాహన సేవలతో పాటు, 23వ తేదీన చక్రస్నానం ఘనంగా జరగనున్నాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 15 నుండి 23వ తేదీ వరకు పలు ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు

## భారత్–అఫ్ఘానిస్తాన్ తొలి T20 నేడే.. హోరాహోరీ పోరుకు సిద్ధం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

భారత్, అఫ్ఘానిస్తాన్ జట్ల మధ్య తొలి ౹20 మ్యాచ్ ఆదివారంఢిల్లీలో రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానుంది. భారత్ ఫేవరేట్‌గా ఉన్నప్పటికీ, అఫ్ఘానిస్తాన్ జట్లను తక్కువ అంచనా వేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు. రషీద్ ఖాన్, గుర్బాజ్, అజ్మతుల్లా, నబి వంటి మ్యాచ్ విన్నర్లు ఆ జట్టులో ఉన్నారు. భారత బౌలింగ్ విభాగం బుమ్రా రాకతో మరింత బలపడింది. అంచనా భారత జట్లలో అభిషేక్, శాంసన్/వైభవ్, ఇషాన్, శ్రేయస్, తిలక్, అక్షర్, సుందర్, నితీశ్, అర్ష్‌దీప్, బుమ్రా తదితరులు



బరిలోకి దిగనున్నారు.

## పోలవరంలో పెద్దపులి సంచారం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం జిల్లాలోకి ఒక పెద్దపులి ప్రవేశించడంతోస్థానికంగా కలకలం రేగింది. రాజవొమ్మంగి మండల పరిధిలో ఈ పులి కదలికలను అటవీశాఖ అధికారులు పక్కాగా గుర్తించారు.
ప్రస్తుతం వాతంగి ప్రాంతంలోని అటవీకొండపై ఈ పెద్దపులి సంచరిస్తున్నట్లు సమాచారం అందింది. పులి జాడను కనిపెట్టేందుకు మరియు దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేకంగా డ్రోన్ల సహాయం తీసుకుంటున్నారు.
పులి సంచారం ఉన్నందున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా అడవిలోకి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## బిడ్డను కోల్పోయిన తల్లి సెల్ఫీ సూసైడ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోనిప్రకాశంజిల్లాసింగరాయకొండలో ఒక అత్యంత విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. తన కన్న కొడుకు సయ్యద్ తాషిక్ (ఈ బాలుడి వయస్సు పదకొండు సంవత్సరాలు) మృతి చెందడంతో తీవ్రమైన మనోవేదనకు గురైన తల్లి మౌలాబీ ఆత్మహత్య చేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది.
ఈ తీవ్రమైన నిర్ణయానికి పాల్పడే ముందు ఆమె ఒక సెల్ఫీ వీడియోను రికార్డు చేశారు. ఆ వీడియోలో ఆమె కన్నీటిపర్యేంతం అవుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు. నా బిడ్డ మృతికి వసతి గృహం నిర్వాహకులే పూర్తి కారణం అని ఆమె ఆరోపించారు. మాకు న్యాయం చేయాలని తాను శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, తనపై ఇష్టానుసారంగా దుర్భాషలాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
భవిష్యత్తులో మరే బిడ్డకూ, ఏ తల్లికీ ఇలాంటి దుస్థితి మరియు బాధలు రాకూడదని ఆమె కోరారు. ఎవరూ ఈ విధంగా నష్టపోవద్దని తెలిపారు. ఎదురవుతున్న ఈ



అవహేళనలను, తీవ్రమైన మానసిక వేదనను తాను ఇక ఏమాత్రం తట్టుకోలేక ప్రాణాలు తీసుకోవాలనుకుంటున్నట్లు ఆ వీడియోలో పేర్కొన్నారు. నా కన్న కొడుకును ఏ స్థలంలో అయితే సమాధి చేశారో, అదే చోట నన్నూ పూడ్చిపెట్టాలని ఆమె కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని, పెద్ద కలకలాన్ని రేపింది.

## లారీ, ఆటో ఢీ.. ముగ్గురు స్పాట్‌లోనే మృతి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

విజయనగరం జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. దత్తిరాజేరు మండలం పరిధిలోని శికారుగంజి జంక్షన్ సమీపంలో లారీ, ఆటో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి.
ఈ ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో, ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మానాపురం గ్రామం నుండి రామభద్రపురం వైపు ఆటో వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.
ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు మృతుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు, అలాగే ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## ఎండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ మృతి, అంతక్రియల్లో పాల్గొని పాడేమోసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం, ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ అకాల మరణ వార్త వినగానే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన స్వగృహ గుల్ల కోట గ్రామానికి చేరుకున్నారు
జగన్ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.
బిఆర్ఎస్ పార్టీ జెండాను జగన్ భౌతిక కాయంపై కప్పి పార్టీ తరఫున అత్యున్నత గౌరవాన్ని ప్రకటించారు.తీవ్ర దుఃఖంలో మునిగిపోయిన కొప్పుల ఈశ్వర్ స్వయంగా జగన్ గారి పాడె మోసి




అంతిమ యాత్రలో పాల్గొని భావోద్వేగానికి లోనయ్యారు ఈ సందర్భంగా జగన్ బిఆర్ఎస్ పార్టీ కి చేసిన సేవలు మరువలేనిదని కొనియాడారు
ఈ కష్టసమయంలో జగన్ కుటుంబసభ్యులకు,



బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు

## “రేవంత్ రెడ్డికి సోయి బుద్ధి జ్ఞానం ఉండదా” వ్యవసాయం దండగ అని చెప్పినవాడు చంద్రబాబు నాయుడు ఇప్పుడు వీడు అదే చేస్తున్నాడు రేవంత్ రెడ్డి

**సారంగపూర్ మండలం రేచపల్లి పత్రిక సమావేశంలో పాల్గొన్నా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

కేంద్ర ప్రభుత్వం గతంలో మోటార్లకు మీటర్లు పెట్టాలని అనుకున్నప్పుడు అప్పుడు ఉన్న కేసీఆర్ గారి ప్రభుత్వం కచ్చితంగా తిరస్కరించారు
రైతులకు 24 గంటల ఆంక్షలు లేని కరెంటు ఇవ్వడమే మా ప్రభుత్వ లక్ష్యం అని కేసీఆర్ గారు అన్నారు
రేవంత్ రెడ్డి కి మోడీ కి సంబంధం ఏంటో తెలియదు గానీ మీటర్లు పెట్టి ప్రక్రియ తెర వెనక ఆరంభింప చేయబడుతుంది
మరోవైపు ట్రాన్స్ఫార్మర్లకు మీటర్లు పెట్టే ప్రక్రియ ఆరంభిస్తారు
ఉమ్మడి రాష్ట్రంలో 9 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చారు
కెసిఆర్ యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ సింగరే పవర్ జెన్ కో ఆరంభింపజేశారు
జెన్కో ద్వారా విద్యుత్ ఉత్పత్తి నాలుగంతలు పెంచారు
అదనంగా సోలార్ పవర్ కూడా ఆడ్ అయింది
బట్టి విక్రమార్ శాసనమండలి లో ఎలినో ప్రభావం వల్ల విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నామన్నారు
ఎలినోకు విద్యుత్ ఉత్పాదనకు సంబంధమేంటి
కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటి తరలింపుకు ఎలినో అడ్డంకి కాదు
ఎన్ డి ఎస్ ఏ వాళ్ళు కూడా అన్నారం సుందిళ్ల చెక్కుచెదరలేదు అని అన్నారు
మేడిగడ్డలో 8 బ్లాక్స్ ఉన్నాయి అందులో 7 చెక్కుచెదరలేదు ఒక్క బ్లాక్లో నాలుగు పిల్లర్లు క్రాక్ వచ్చింది
కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అయితే దెబ్బ తిన్నది 200 కోట్లు మాత్రమే
ఎల్ఎంటి వాళ్లే దాన్ని రిపేర్ చేస్తా అంటున్నారు అది మన ప్రభుత్వానికి ఖర్చు కాదు
కాల్వ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటే కాల్వ నీళ్లు ఇవ్వరు కరెంటు ఇచ్చే అవకాశం ఉన్న కరెంటు ఇవ్వరు
ఆనాడు 24 గంటల కరెంటు ఇస్తే ఇప్పుడు 12:00 గంటలు ఇస్తున్నారు అది ఎప్పుడు వస్తది ఎప్పుడు పోతదో తెలియదు
రేవంత్ రెడ్డికి సోయి బుద్ధి జ్ఞానం ఉండదా
రేవంత్ రెడ్డి అసెంబ్లీలో నాకు ఎద్దు లేదు ఎవుసం లేదు నేను రియల్ ఎస్టేట్ బ్రోకర్ ను అని చెప్పుకున్నాడు
నేను మొన్న రైతులతో అన్న రేవంత్ రెడ్డి కి ఎద్దులేదు ఎవుసం లేదని దాన్ని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నాడు
వ్యవసాయం దండగ అని చెప్పినవాడు చంద్రబాబు నాయుడు ఇప్పుడు వీడు అదే చేస్తున్నాడు రేవంత్ రెడ్డి



యూరియా యాప్ అనేది రైతుల ఎవరికీ అర్థం కావడం లేదు
శిఖం భూములు చేసే దళిత బలహీనవర్గాలకు యూరియా అవసరం లేదా
వ్యవసాయ అధికారులతో మాట్లాడితే ఎంఆర్ఓ తో మాట్లాడమంటారు. ఎంఆర్ఓ గారిని అడిగితే పట్టా లేదు అంటారు
రేవంత్ రెడ్డి లాగా భూముల బ్యారం చేద్దాం అన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండంగా ఎకరానికి 50 లక్షల వస్తే ఇప్పుడు అమ్ముదాం అంటే 20 లక్షలు కూడా రావట్లేదు
మీటర్లు పెడితే రైతును బలి చేసినట్టే కదా
అల్పపీడన ప్రభావం వల్ల వర్షాలు పడి వ్యవసాయ బావులలో కొద్దిగా నీరు ఉన్నది కానీ కరెంటు లేదు
సాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం మరియు ఎరువుల సౌకర్యం కల్పించే బాధ్యత మీ పైన ఉంది రబీలో ఈ సౌకర్యాలు లేకపోతే క్రాస్ హాలిడే ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## గుమ్మనూరు గ్రామంలోని 5 వినాయక విగ్రహాలకు రూ.1.25 లక్షల విరాళం ఇచ్చిన గుమ్మనూరు నారాయణ.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఆలూరు నియోజకవర్గ పరిధిలోని చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామంలో బిజెపి బిఎల్ఓ గుమ్మనూరు నారాయణ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గుమ్మనూరు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు గుమ్మనూరు నారాయణ రూ. 1,25,000 విరాళాన్ని అందజేశారు. గుంతకల్లు ఎమ్మెల్యేగుమ్మనూరు జయరాం తండ్రి పి. బసప్ప ఆధ్వర్యంలో శనివారం ఈ విరాళాల పంపిణీ చేశారు.గ్రామంలోని ఐదు వినాయక మండపాల నిర్వాహకులకు గుమ్మనూరునారాయణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇందులో లంబోదర యూత్‌కు రూ. 50,000, హులిగమ్మదేవి టెంపుల్ యూత్‌కు రూ. 50,000, పెద్దమ్మ టెంపుల్ యూత్‌కు రూ. 10,000, సుంకులమ్మ టెంపుల్ యూత్‌కు రూ. 10,000, ఆంజనేయస్వామి టెంపుల్ యూత్‌కు రూ. 5,000 చొప్పున విరాళాలు



అందించారు. మొత్తంగా రూ. 1,25,000ను నిర్వాహకులకు అందజేశారు.
ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ.. వినాయక చవితి వంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు గ్రామంలో ప్రజలందరినీ ఐక్యంగా నిలబెడతాయని అన్నారు. యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. గ్రామంలో మంచి కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగాలని,ప్రజలకుఉపయోగపడే కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.
వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని వివిధ యూత్ సభ్యులు చేపడుతున్న ఏర్పాట్లను ఆయన అభినందించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గుమ్మనూరు పి. బసప్ప, వివిధ వినాయక మండపాల యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. విరాళం అందించిన గుమ్మనూరు నారాయణకు యూత్ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలూరు లో మల్లప్ప స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరశైవ లింగాయతులు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఆలూరు పట్టణంలో కీర్తిశేషులు రుద్రముని స్వామి పెద్ద కుమారుడు మల్లప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండగా శ్రీశ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయ ట్రస్టు సభ్యులు వీరభద్ర గౌడ్, బసవరాజు గౌడ్, గజేంద్ర గౌడ్, పరమేష్ గౌడ్, భీమ లింగ గౌడ్, ఈశ్వర్ గౌడ్, మల్లప్ప గౌడ్, బద్రి గౌడ్, మల్లికార్జున స్వామి, ఎర్రి స్వామి, శివ రుద్ర స్వామి, మరియు ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు



మల్లప్ప స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కుటుంబానికి ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి కాపుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయికల్ కు చెందిన చెట్పల్లి ప్రభాకర్ ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాఅతనికి అత్యవసర సహాయం కోసం విజ్ఞప్తి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జగిత్యాల జిల్లా రాయికల్ వాసి చెట్పల్లి ప్రభాకర్ ప్రస్తుతం తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో (లంగ్ డామేజ్ ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉండటంతో, వైద్యుల పర్యవేక్షణలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.
ఈ చికిత్సకు భారీగా ఖర్చు అవుతున్నందున, ప్రభాకర్ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది.ఈ క్లిష్ట సమయంలో మన వంతు సహాయం అందిద్దాం. మీరు అందించే చిన్న సహాయం కూడా ఆయన చికిత్సకు ఎంతో




ఉపయోగపడుతుంది.మీకు సాధ్యమైనంత ఆర్థిక సహాయం చేయండి.మన మిత్రుడి ప్రాణాలను కాపాడేందుకు మనమంతా కలిసి నిలబడదాం.ఈ సందేశాన్ని మీ బంధువులు, మిత్రులు మరియు వాట్సాప్ గ్రూపుల్లో వీలైనంత ఎక్కువగా షేర్ చేయండి.
“మనిషికి మనిషే అండ... ఆపదలో ఒక చిన్న తోడ్పాటే ప్రాణదానం.”
చెట్పల్లి ప్రభాకర్ గారి త్వరితగతిన కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం. సహాయం చేయడం కోసం చెట్పల్లి తేజశ్వనియూపీఐ / ఫోన్పే :౦917893075285 బిబిబిబి

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ,సెప్టెంబర్,14, 2026
www.trinetnews.com

# మల్లాపూర్ మండల ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఇల్లందుల వేణు గోపాల చారిని నియమించినజగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఇల్లెందుల వేణుగోపాల చారి అలాగే ప్రధాన కార్యదర్శిగా నాగ శేషులను నియమించిన జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడేపు రాజమౌళి

ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలను తెలుసుకుని వారికి అంగీకారంగా వెదురుతూ మెదులుతూ ప్రజలకు సేవ చేయాలని ఏలాంటి పరిస్థితుల్లోకూడా ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోలీస్టేషన్ మండల రెవెన్యూ మండల ప్రజా పరిషత్ ల లో అధికారులు పనులు చేయకుంటే వారి పనులను కూడా మనం చేయాలని వారికి హితవు పలికారు సంబంధిత ఐడి కార్డు వాహనా స్టికర్ అలాగే అపాయింట్మెంట్ లెటర్ లు ఆడెపు రాజమౌళి అందజేశారు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా వ్యవరించాలని ప్రజలకు ఏమన్నా సమస్య ఉంటే మేమున్నామని ప్రభుత్వాధికారులతో న్యాయబద్ధంగా చట్టబద్ధంగా పద్ధతి ప్రకారం ప్రజలకు ఏరకంగా అయినా వారికి అందుబాటులో ఉండి ఏ పనైనా ఉచిత సేవతో మీకు మేము అందుబాటులో ఉండగలమని రాజమౌళి తెలిపాడు

## వినాయక నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన పందిర్లు

## ఒకరోజు ముందే గ్రామంలో పండుగ సందడి ఏర్పాట్లు యువత ఉత్సాహం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

వినాయక చవితి ఉత్సవాలకు వేలేరు గ్రామం తో పాటు పలు మండలాలు ముస్తాబవుతున్నాయి ఈనెల 14వ తేదీ సోమవారం నుంచి వినాయక ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా గ్రామాలలో యువకులు చిన్నారులు ఉత్సాహంగా వినాయక పందిళ్ల ఏర్పాటు చేస్తున్నారు పలు ప్రాంతాలలో ఇప్పటికే పందిల నిర్మాణం పూర్తి కాగా మరికొన్నిచోట్ల,అలంకార పనులు కొనసాగుతున్నాయి వినాయక విగ్రహాల ప్రతిష్టిచ్చేందుకుమండపాలనుఅందంగాతీర్చిదిద్దుతున్నాం విద్యుత్ దీపాలు రంగురంగుల అలంకరణలతో పందిళ్లను ఆకర్షణీయంగా ముస్తాబు చేస్తున్నారు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు చిన్నారులు సైతం పందిళ్లలో ఏర్పాట్లలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు దీంతో వినాయకుని రాత్రులు ప్రారంభానికి ముందే వెలేరు పట్టణంలో పాటు కుకునూరు మండలంలోని పలు గ్రామాలలో వాతావరణ నెలకొంది

# యస్ యస్ మాసజ్ సేంటర్ రాయికల్ లో ప్రారంభం.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జగిత్యాల జిల్లాలోని రాయికల్ పట్టణం లోని వివేకవర్ధిని స్కూల్ పక్కన యస్ యస్ మాసజ్ సెంటర్ ను. చేర్ల కొండాపూర్ గ్రామానికి చెందిన బుడికె సంతోష్ నవ్య శ్రీ కి చెందిన మాస జ్ సెంటర్ ను యాజమాన్యం ప్రారంభించారు ఈ మెసేజ్ సెంటర్ ద్వారా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ సెంటర్ ఇంతవరకు హైదరాబాద్ యందు చాలా వరకు విస్తారంగా ఉన్నాయని తెలిపారు.. ఈ సందర్భంగా మెసేజ్ సెంటర్ కు వచ్చిన మహితాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు మరియు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య మెసేజ్ చేయించు కొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ. మన ఏరియాలో మనకు చాలా మంది కి అనవసరమైన పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి ఇక్కడ అందరికీ ఉపయోగపడే విధంగా

ఒక్కసారిగా మసాజ్ చేయించికొని వారు మళ్లీ మళ్లీ చేయించు కోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ మెసేజ్ సెంటర్ యందు పది నిమిషాలు చేసుకుని చాలా వరకు రిలీఫ్ అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఫుల్ బాడి షోల్డర్ బ్యాక్ విత్ రోలర్ డిప్ రిలాక్షేషన్ మరియు హెల్త్ ప్రియరిటి ఉంటుందని నిర్వాహకులు తెలిపారని హనుమల్ల సత్యనారాయణ తెలిపారు

# చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో వర్షం పడితే ప్రయాణికులకు అవస్థలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కొద్దిపాటి వర్షానికే పరిస్థితి దారుణంగా మారుతోంది. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వర్షం కురిసిన ప్రతిసారీ బస్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు నీటిలోంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

మరోవైపు బస్టాండ్ పరిసరాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇలాంటి పరిస్థితి నెలకొంటోందని ప్రయాణికులు వాపోతున్నారు. నీరు నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో పరిశుభ్రత, ప్రజారోగ్యంపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది.





కొద్దిపాటి వర్షానికే ఈ పరిస్థితి ఉంటే, భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రయాణికుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ఆవరణలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్య తీసుకోవాలి

# జగిత్యాల పట్టణంలో పలు గణేష్ ఆగమన వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలోని గణేష్ నగర్‌లో లక్ష్మీ బాయ్స్ ఆధ్వర్యంలో గణేష్ ఆగమన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అలాగే శివ వీధి టవర్ సర్కిల్ వద్ద శివ య్య యువసేన ఆధ్వర్యంలో గణేష్ ఆహ్వానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు “ఒక గొప్ప ఆరంభం ఒక శాశ్వత బంధం“ అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ గణేశుడిని ప్రార్థించినట్లు తెలిపారు. యువత భక్తిశ్రద్ధలతో పండుగలను నిర్వహించడం అభినందనీయమని, గణేష్ నవరాత్రి ఉత్సవాలను అందరూ ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణశీలో నిర్వహిస్తూ అందరూ భక్తి భావంతో గణనాథుడి ఆశీస్సులు పొందాలని ఆమె కోరారు

కార్యక్రమంలో కౌన్సిలర్ దుమల రాజు కుమార్, అల్లాల సరిత రమేష్, అయూబ్, మాజీ కౌన్సిలర్ పంబల రాము, జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుడికి భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు.



# ఆధ్యాత్మికత నింపే విఘ్నేశ్వరుని ఆగమనం“ వినాయక చవితి ప్రత్యేకం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:





సనాతన హైందవ ధర్మంలో పండుగలకు విశిష్టమైన స్థానం ఉందని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ప్రత్యేకంగా జగిత్యాల జిల్లా వార్తాలోకం ప్రతినిధి గట్టు లక్ష్మీ నరసయ్యతో అన్నారు

నిత్యజీవితపు పరుగులో తీరికలేక పనుల్లో నిమగ్నమయ్యే ప్రజలకు పండుగలు ఆధ్యాత్మిక ప్రశాంతతను, కుటుంబ ఆనందాన్ని అందిస్తాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకేచోట చేరి ఆనందోత్సాహాలతో గడిపే సందర్భాలు పండుగలు. అలాంటి పర్వదినాలలో వినాయక చవితికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది.

వినాయక చవితి సమీపిస్తుందంటే చాలుఢభారతదేశ వ్యాప్తంగా ఊరూవాడా సందడి మొదలవుతుంది. వీధుల్లో రంగురంగుల మండపాలు, ఇంటింటా పూజా ఏర్పాట్లు, పిల్లల కేరింతలు, భజనలు, భక్తిగీతాలుఎటుచూసినా ఆధ్యాత్మిక వాతావరణమే కనిపిస్తుందని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు విఘ్నేశ్వరుని ఆగమనంతో దేశమంతటా భక్తి పరిమళాలు వెదజల్లుతాయని, పరాభవ నామ సంవత్సరం లో

వినాయక చవితి సెప్టెంబర్ 14వ తేదీ, సోమవారం జరుపుకోనున్నారని,ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి విశిష్టత ను వివరించారు.

భాద్రపద శుక్లపక్ష చతుర్థి నాడు జరిగే ఈ పర్వదినంతో గణేశోత్సవాలు ప్రారంభమవుతాయి. పది రోజుల ఉత్సవాలు అనేక ప్రాంతాల్లో నిర్వహించి, అనంత చతుర్దశి నాడు నిమజ్జనంతో ముగుస్తాయి.

“తొలి పూజ అందుకునే వినాయకుడు“ఏ శుభకార్యమైనా, ఏ పూజైనా, ఏ యజ్ఞమైనా ముందుగా గణపతిని పూజించడం భారతీయ సంప్రదాయం. అందుకే ఆయనను ఆదిపూజ్యుడు, అగ్రపూజ్యుడు అని భక్తులు సంభోదిస్తారు.

వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు. అందుకే ఆయనకు విఘ్నేశ్వరుడు, విఘ్నరాజుడు, గణనాథుడు, గణపతి, లంబోదరుడు, గజాననుడు వంటి అనేక పేర్లు ఉన్నాయి.

చవితి రోజున భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ఆరాధిస్తే జీవితంలోని ఆటంకాలు తొలగి, చేపట్టిన కార్యాలు విజయవంతమవుతాయని భక్తుల విశ్వాసం. అయితే వినాయకారాధనలోని అసలైన సందేశం కేవలం కోరికలు కోరడం మాత్రమే కాదు; జ్ఞానం, వివేకం, సహనం, పట్టుదలతో సమస్యలను ఎదుర్కోవాలనే జీవనసూత్రం కూడా.

“గణేశుని రూపమే ఒక గొప్ప సందేశం“గణపతి రూపంలోని ప్రతి అంశం మానవ జీవితానికి ఒక సందేశాన్ని అందిస్తుంది.

ఏనుగు తల విశాలమైన జ్ఞానం, వివేకానికి ప్రతీక. పెద్ద చెవులు ఎక్కువగా వినాలి, ఓర్పుతో ఇతరుల మాటలను ఆలకించాలి అనే సందేశం.

చిన్న కళ్ళు ఏకాగ్రతకు సంకేతం.వంకర తొండం పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించే సామర్థ్యానికి ప్రతీక.పెద్ద పొట్ట జీవితంలోని సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరించాలనే బోధ.ఎలుక వాహనం చిన్నదైన శక్తినీ సరైన మార్గంలో ఉపయోగిస్తే గొప్ప కార్యాలు సాధ్యమవుతాయని సూచిస్తుంది.అందువల్ల గణేశుని రూపం కేవలం పూజార్హమైన దైవస్వరూపమే కాదు; మానవ జీవితానికి ఒక తాత్త్విక సందేశం అందిస్తుంది.పురాణ కథనాల ప్రకారం ఒకసారి పార్వతీ పరమేశ్వరులు తమ కుమారులైన గణేశుడు, కుమారస్వామికి ఒక పరీక్ష పెట్టారు. ముల్లోకాలను ప్రదక్షిణ చేసి ముందుగా తిరిగి వచ్చినవారికి విశిష్టమైన స్థానాన్ని ప్రసాదిస్తామని చెప్పారు.కుమారస్వామి వెంటనే తన వాహనమైన నెమలిని అధిరోహించి ముల్లోకాల యాత్రకు బయలుదేరాడు. గణేశుడు మాత్రం కొద్దిసేపు ఆలోచించాడు. అనంతరం తన తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరుల చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ చేశాడు.తల్లిదండ్రులే తనకు సర్వలోకాలతో సమానమని భావించిన గణేశుని వివేకానికి, జ్ఞానానికి మెచ్చిన శివపార్వతులు ఆయనను విజేతగా ప్రకటించారని పురాణగాథ.శక్తికంటే యుక్తి గొప్పదిఢ వేగంకంటే వివేకం గొప్పది.తల్లిదండ్రుల సేవ చాలా గొప్పదనే సందేశం అందజేశాడు అందుకే గణేశుడు జ్ఞానానికి, బుద్ధికి, వివేకానికి అధిదేవతగా ఆరాధనలు అందుకుంటున్నారు.భాద్రపద శుక్ల చతుర్థి నాడు గణపతిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.వేదమంత్రాలు, గణపతి స్తోత్రాలు, భజనలు, హారతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతుంది. ఇంటింటా చిన్న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి కుటుంబ సభ్యులంతా కలిసి పూజలు చేయడం భారతీయ కుటుంబ వ్యవస్థలోని అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది.“ఏకవింశతి పత్రి పూజ విశిష్టత“వినాయక చవితి పూజలో ఏకవింశతి పత్రి పూజ, అంటే 21 రకాల పత్రాలతో గణపతిని అర్చించడం విశిష్ట సంప్రదాయం. ఒక్కో పత్రాన్ని ఒక్కో గణేశ నామంతో సమర్పించడం ఆనవాయితీ.జమ్మి, మారేడు వంటి అనేక రకాల పవిత్ర పత్రాలను ప్రాంతీయ సంప్రదాయాలకు అనుగుణంగా పూజలో ఉపయోగిస్తారు. 21 పత్రాలతో గణపతిని అర్చించే ఆచారం గణేశారాధనలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ప్రకృతిలో లభించే ఆకులు, పూలు, పత్రాలతో దేవుని పూజించడం ద్వారా మన భారతీయ సంప్రదాయం ప్రకృతితో మానవుడి అనుబంధాన్ని కూడా గుర్తుచేస్తుంది.“దూర్వామోదకాల ప్రత్యేకత“గణపతికి అత్యంత ప్రీతికరమైన వాటిలో దూర్వా (గరిక) ఒకటి. వినాయక పూజలో దూర్వాకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే మోదకాలు కూడా గణపతికి ప్రీతికరమైన నైవేద్యంగా భావిస్తారు.మోదకంలోని మాధుర్యం మనిషి జీవితంలో జ్ఞానం ద్వారా పొందే ఆనందానికి ప్రతీకగా భావించవచ్చు. కష్టపడి సాధించిన జ్ఞానఫలం చివరకు మధురమైన అనుభూతిని ఇస్తుందనే సందేశాన్ని కూడా ఇందులో చూడవచ్చు.“మట్టి వినాయకుడుప్రకృతికి మన నివాళి“ఆధునిక కాలంలో వినాయక చవితి సందర్భంగా మరో ముఖ్యమైన సందేశాన్ని గుర్తుంచుకోవాలిపర్యావరణ పరిరక్షణ.మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజించడం మన సంప్రదాయంలో సహజమైన పద్ధతి. మట్టితో పుట్టిన రూపం తిరిగి ప్రకృతిలో కలిసిపోవడం జీవనచక్రానికి ప్రతీక.అందువల్లమట్టి వినాయకుడిని ప్రతిష్ఠిద్దాంప్రకృతిని పరిరక్షిద్దాంపండుగ ఆనందాన్ని పర్యావరణ బాధ్యతతో ప్రకృతికి హాని కలిగించకుండా ఉండటం నేటి సమాజం ముందు ఉన్న ముఖ్యమైన బాధ్యత.“సామూహిక గణేశోత్సవాలకు చారిత్రక నేపథ్యం“ భారత జాతీయోద్యమ చరిత్రతో వినాయక చవితి కి ప్రత్యేకమైన అనుబంధం ఉంది.19వ శతాబ్దం చివరి భాగంలో ప్రజల్లో జాతీయ భావాలను పెంపొందించడంలో ప్రజా ఉత్సవాలు ఒక ముఖ్యమైన పాత్ర పోషించాయి. లోకమాన్య బాల గంగాధర తిలక్ గణేశోత్సవాలను ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే సామూహిక ఉత్సవాలుగా విస్తరించడంలో విశేష పాత్ర పోషించారు. 1893లో ఆయన ప్రజా గణేశోత్సవాలకు కొత్త ఊపునిచ్చారు. వివిధ వర్గాల ప్రజల్లో ఐక్యత, సామాజిక చైతన్యం, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ ఉత్సవాలను ఒక వేదికగా మలిచారు.అప్పటి నుంచి సామూహిక గణేశోత్సవాలు మరింత విస్తరించి దేశవ్యాప్తంగా ప్రజల పండుగగా మారాయి.భక్తితో పాటు ఐక్యతకు ప్రతీకగా నిలిచింది .గణేశోత్సవంసామాజిక సమైక్యతకు వేదికగణేశ మండపాల వద్ద కులం, వర్గం, ఆర్థిక స్థితి అనే భేదాలు పక్కకు తొలగిపోతాయి. చిన్నా పెద్దా, ధనిక పేద అనే తేడా లేకుండా అందరూ ఒకే భక్తిభావంతో గణపతిని దర్శిస్తారు.పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. భజనలు, హరికథలు, సంగీత కార్యక్రమాలు, అన్నదానాలు వంటి సేవా కార్యక్రమాలు అనేక ప్రాంతాల్లో జరుగుతాయి.అందుకే గణేశోత్సవంభక్తికి వేదికసంస్కృతికి ప్రతీకసామాజిక సమైక్యతకు సందేశంజాతీయ చైతన్యానికి చిహ్నం.ప్రాంతీయ సంప్రదాయాలు, కుటుంబ ఆచారాలను బట్టి గణపతిని వివిధ రోజుల పాటు పూజిస్తారు. కొందరు ఒకటిన్నర రోజు, మరికొందరు మూడు, ఐదు, ఏడు లేదా తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున జరిగే గణేశోత్సవాలు సాధారణంగా అనంత చతుర్దశి వరకు కొనసాగుతాయి.

భజనలు, గణపతి స్తోత్రాలు, హారతులు, ప్రత్యేక నైవేద్యాలతో రోజులు భక్తి పారవశ్యంతో గడుస్తాయి. “గణేశుడుమహాభారత లేఖకుడు“ పురాణ సంప్రదాయం ప్రకారం, మహర్షి వేదవ్యాసుడు మహాభారతాన్ని రచించేందుకు గణపతిని లేఖకుడిగా కోరాడు.

రచన, అధ్యయనం, ఏకాగ్రత, జ్ఞానసాధనకు గణపతి ప్రతీకగా నిలుస్తాడు. అందుకే విద్యార్థులు, రచయితలు, కళాకారులు ప్రత్యేకంగా గణేశుని ఆరాధిస్తారు.

విఘ్నాలను తొలగించేది భక్తి మాత్రమే కాదుఢ వివేకం కూడావిఘ్నేశ్వరుడిని పూజించడం వెనుక ఒక గొప్ప జీవనతత్వం ఉంది. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను దేవుడు వచ్చి తొలగిస్తాడని మాత్రమే భావించడం కన్నా, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, సరైన నిర్ణయం తీసుకునే వివేకం, కష్టపడే శక్తి మనలో కలగాలని ప్రార్థించడమే గణపతి ఆరాధనలోని గొప్ప సందేశం.గణపతి మనకు నేర్పేది

పెద్దగా ఆలోచించాలిశ్రద్ధగా వినాలిఏకాగ్రతతో పనిచేయాలివివేకంతో నిర్ణయాలు తీసుకోవాలిఎన్ని అడ్డంకులు వచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలి.

అదే నిజమైన విఘ్నవినాశనం.“సాగనంపే వేళఢ మళ్లీ రావాలనే ఆహ్వానం“ఉత్సవాల చివరి రోజున వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతారు. శోభాయాత్రలు, భజనలు, మంగళవాయిద్యాల మధ్య గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తారు.తమ ఆరాధ్య దైవాన్ని సాగనంపుతారు.నిమజ్జనం అనేది ముగింపు మాత్రమే కాదు. అది వచ్చే ఏడాది మళ్లీ భక్తి, ఆనందం, ఆశలతో స్వాగతించేందుకు ఇచ్చే వీడ్కోలు.వినాయక చవితి కేవలం ఒక పండుగ కాదు. అది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కుటుంబ అనుబంధం, సామాజిక సమైక్యత, పర్యావరణ చైతన్యం కలగలిసిన మహోన్నతమైన ఉత్సవం.విఘ్నేశ్వరుని పెద్ద తల మనకు విశాలంగా ఆలోచించడం నేర్పుతుంది. పెద్ద చెవులు ఓర్పుగా వినడం నేర్పుతాయి. చిన్న కళ్ళు ఏకాగ్రతను బోధిస్తాయి. ఆయన రూపమంతా మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తుంది.!!

## మాసాయిపేటలో గత వారం రోజులు క్రితం ప్రారంభించిన వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఐదు రూపాయలకే త్రాగునీరు అందిస్తున్నారు ఈ సందర్భంగా ఆదివారం ఉదయం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

గ్రామస్తులకు సర్పంచ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు రూపాయలు 150 రీఛార్జి తో ఈ కార్డులను అందజేసినట్లు సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు విజయవంతం చేశారు ఇలాంటి వాటర్ ప్లాంట్ ను మరొకటి ఏర్పాటు చేయాలని మాసాయిపేట్ గ్రామస్తులు తెలిపారు!

## బోర్లం గ్రామంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కించపరిచిన అమర ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాల నాయకులు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

కోటగిరి బోర్లం గ్రామంలో దళిత సంఘాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా చేసిన దళిత సంఘాల నాయకులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ హమరా ప్రసాద్ అనే వ్యక్తి భారత రాజ్యాంగ ఫలాలను పొందుతూనే రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ నిర్మాత మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. సమాజంలో కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా కించపరచి మాట్లాడుతూ. రాష్ట్రంలో అలజలు సృష్టిస్తున్న ఉన్మాది భావాలు ఉన్న అమర ప్రసాద్ ను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వాడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా చేసి రాష్ట్రవ్యాప్తంగా అమర ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బహుజన సంఘాలు నువ్వు చేసిన వ్యాఖ్యలపై చింతిస్తూ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనియెడల దళిత బహుజన వర్గాల చేతిలో నీకు చెప్పు దెబ్బలు తప్పవని అమర ప్రసాద్ ని హెచ్చరించిన దళిత సంఘాల నాయకులు అమర ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను దళిత సంఘాల నాయకులు కోరారు

ఈ కార్యక్రమంలో బోర్లం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కమ్మరి నర్సింలు, గ్రామ సర్పంచ్ మన్నే రమేష్, మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్ రెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్ నర్సింలు గొబ్బురు జనర్దన్ రెడ్డి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు,దళిత బీసీ సంఘాల నాయకులు మంద శ్రీనివాస్, మమ్మాయి లక్ష్మణ్ ,బొప్పని శీను, పోతురాజు లింగం,మన్నే ఐకెపి సాయిలు, కల్లూరి రాజారామ్, ఎర్రోళ్ల బాలు, గుజ్జరి నాగరాజు డాక్టర్ సాయిలు, మన్నె నాగభూషణం, కమ్మరి గంగారం, వెంకటరత్నం, మన్నె సురేష్,మన్నే విట్టల్, బేగరి సెంట్రింగ్ సాయిలు మన్నే సాయిప్రసాద్, N విష్ణు, శివ సంగమేశ్వర్ ముస్లిం మైనార్టీ యువకులు సయ్యద్ నిసార్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలో కీలక చేరికలు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

చేరికలు చూస్తుంటే మార్పు దిశ స్పష్టంగా కనిపిస్తోంది!ఏతలకొండపల్లిలో కాంగ్రెస్ బలం పెరుగుతోంది..ఏకాంగ్రెస్ జెండా.. ప్రజలకు అండ!
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు మరో నిదర్శనం ఆదివారం నాడు జరిగిన భారీ చేరికలు. స్వతంత్రంగా గెలుపొందిన పుల్సింగ్ తండా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,ఉప సర్పంచ్ జర్పుల సురేష్ నాయక్తో పాటు వారి పాలక మండలి సభ్యులు,అలాగే పడమటి తండా ఉప సర్పంచ్ రాత్లావత్ కిషన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.ఈ చేరికలను కీలకంగా సమన్వయం చేసిన వీరన్నపల్లి గ్రామ సర్పంచ్ రామ్ లక్ష్మణ్ యాదవ్,ఉప సర్పంచ్ రాఘవేందర్ యాదవ్,మెదక్పల్లి సర్పంచ్ అవురుచింతల రమేష్,రాజేందర్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది.ప్రజల కోసం పనిచేసే నాయకులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వైపు రావడం శుభపరిణామం.తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాములు,సీనియర్ నాయకులు రేణు రెడ్డి,అవాంచ నర్సింహ రెడ్డి,యాదయ్య గౌడ్,మిన్నల డేవిడ్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కిషన్,నరేందర్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ,చిత్తరంజన్ దాస్,రాజు రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ చేరికలతో తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను మరింత బలంగా ఎగురవేస్తూ,ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## పుంగనూరులో పార్థివ గణపతుల పంపిణీ





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

అన్నమయ్య జిల్లా పుంగనూరులోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శ్రీ వారాహి టీం ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 900 పార్థివ గణపతి ప్రతిమలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాము దీక్షితులు మాట్లాడుతూ పుట్టమట్టి, నవధాన్యాలు, పసుపు, కుంకుమ, గంధం, విభూది, గజమయము, గోమయము, చందనం, తెల్లసాసులు, వట్టివేర్లు, చంగల్వకోష్టం, పచ్చకర్పూరం, రక్తచందనం, శ్వేతచందనం, బిల్వపత్రం, భస్మం తదితర 21 రకాల శుభద్రవ్యాలను మిశ్రమం చేసి పార్థివ గణపతి ప్రతిమలను తయారు చేసి అందిస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితిని పురస్కరించుకుని గత మూడేళ్లుగా శ్రీ వారాహి టీం యువత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శుభద్రవ్యాలతో పార్థివ గణపతిని తయారు చేసి శాస్త్రోక్తంగా పూజిస్తే విశేషమైన పూజా ఫలితం లభిస్తుందని, సర్వసంపదలు, వంశవృద్ధి, సర్వజయాలు కలుగడంతోపాటు రాహు, కేతు దోష నివారణకు సమానమైన ఫలితం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రాహుల్, గోపాల్, పురుషోత్తం, అభివర్షిత్ రెడ్డి, రెడ్డి ప్రీతం, భానుప్రకాష్, పవన్, సాయికార్తీక్, వికాస్, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐపిసి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మధు యాష్కీ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డా. జిల్లెల ఆదిత్య రెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ ) చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ మధు యాష్కీ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐపీసీ రాష్ట్ర అధ్యక్షులు డా. జిల్లెల ఆదిత్య రెడ్డి అనంతరం ఏఐపీసీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రొఫెషనల్స్ను మరింతగా భాగస్వామ్యం చేయడం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఏఐపీసీ ను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రొఫెషనల్స్ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించాము.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి విశేష స్పందన



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

హాలియా: పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా ప్రధాన కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందిస్తూ, ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని నిర్వాహకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి విగ్రహాలను స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.
ఈ సందర్భంగా హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టుమత్తు వెంకటేష్ గుప్తా తొలి మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించి గరుడ ఫౌండేషన్ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టడం అభినందనీయమని పేర్కొంటూ ఫౌండేషన్ నిర్వాహకులను ప్రోత్సహించారు.
ప్రకృతిని కాపాడుతూ పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## రేపు 14-09-2026 సోమవారం గణేష్ చతుర్థి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ శుభాకాంక్షలు తెలిపారు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

విగ్నేశ్వరుని కృపతో విఘ్నాలన్ని తొలగి, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారుజిల్లాలో ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా, భక్తితో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ... గణపతి ఆశీర్వాదాలతో జిల్లాలో ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలు, శాంతి, ఆర్థిక స్థితి మెరుగుపడాలని ఆకాంక్షించారు. పర్యావరణ రక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించి, నీటి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో స్వచ్ఛత, క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలను కోరారు.
నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని ప్రజలకు తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## ఊర్లోకి రావాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.. పట్టించుకోని అధికారులు.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

స్వచ్ఛభారత్, స్వచ్ఛ చిలకలూరిపేట పట్టణాన్ని సాధ్యం చేయడం వీలు కావడం లేదు. జాతీయ రహదారులు, రహదారుల నుంచి చిలకలూరిపేట లోపలికి రావాలంటే తప్పని సరిగ్గా ముక్కు మూసుకోవాలసిందే. లేదా కొద్ది సేపు ఊపిరి ఆపుకోవాలసిందే. ప్రస్తుతం చిలకలూరిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ పరిస్థితి. చీరాల లాంటి దూర ప్రాంతాలనుంచి పసుమర్తి మీదుగా చిలకలూరిపేట లోపలికి ఓగేరు వాగు దాటి వస్తుంటే వాగు పక్కనే చెత్త, చనిపోయిన జంతువుల కళేబరాలను అక్కడే పడవేయటం, చెత్తను కాల్చడంతో విపరీతమైన దుర్వాసన వస్తుంది. అదే మాదిరి ఒంగోలుకు వెళ్లే రహదారి వెంబడి ఉగేరు బ్రిడ్జి దాటిన తర్వాత చెత్తను పడవేయడంతో అక్కడ నుంచి కూడా విపరీతమైన దుర్వాసన వస్తోంది. పక్కనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాలున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. చిలకలూరిపేట నుంచి రహదారిలో గణపవరం ప్రారంభంలో ఉన్న బ్రిట్టి వద్ద కలదా చెత్తను వేయటంతో దుర్వాసన వస్తుంది. దీంతో పట్టణ నలుమూలల ఎక్కడి నుంచి పట్టణంలోకి ప్రవేశించాలంటే తప్పని సరిగా ముక్కు మూసుకోక తప్పడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పేట పట్టణంలో రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

పల్నాడు అడిషనల్ ఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి (ఐపీఎస్) ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరచరిత్ర ఉన్నవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు తమ నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలని అధికారులు సూచించారు. పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టి తిరిగి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు వారిని తీవ్రంగా హెచ్చరించారు.



## మాసాయిపేట గ్రామ ప్రజలకు అధికారులకు మరియు ఆఫీసర్లకు వినాయక చవితి శుభాకాంక్షలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

మాసాయిపేట ప్రజలు అందరూ ఆయుర్ ఆరోగ్యాలతో బాగుండాలని వేడుకుంటారు వినాయక చవితి శుభాకాంక్షలు

## అంక్సాపూర్ లో ప్లాస్టిక్ నిషేధిస్తూ స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన సర్పంచ్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ను ప్రారంభించారు. స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులు వినియోగించలని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పర్యావరణ పరిరక్షణ కోసం మనమందరం కూడా పాటుపడాలని ప్లాస్టిక్ వాడకాలు తక్షణమే అందరూ తగ్గించుకొని స్టీల్ పాత్రలే వాడాలని దానివల్ల మనుషులకు నష్టం జరగదని సర్పంచ్ తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించి మన గ్రామాన్ని మనం కాపాడుకుందాం-మన గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా ఆరోగ్యంగా తీర్చిదిద్దాం.అని
ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ గ్రామంలోని ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెళ్ల చిన్న రాజేశ్వర్, గ్రామ వార్డు మెంబర్లు, ఆర్మూర్ మోహన్, బుట్టి మధు, తిట్ల విజయ్, తిట్ల సంతోష్, బుట్టి మహిపాల్, బబ్బురు శ్రీనివాస్, బుట్టి మౌనిక, బుట్టి నర్సు, చెడిమెల భువన శ్రీ, మచ్చనర్సుబై, తిట్ల హరిప్రియ మరియు గ్రామ ప్రజలు గణేష్ మండలి ప్రెసిడెంట్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫర్టిలైజర్ షాప్స్ విస్తృత తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

జిల్లా వ్యవసాయ అధికారి స్వర్ణ విజయ్ చంద్ర మండల పరిధిలో కల అన్ని ఫర్టిలైజర్ షాప్స్ ను పరిశీలించారు. పెదనాగారంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వంతడుపులలోని పరమేశ్వర ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, నర్సింహులపేటలోని హాకా ఫర్టిలైజర్, సుమన్ ట్రేడర్స్ ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. బిల్లుల పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు పి వో ఎస్ మిషన్లలో నమోదైన ఎరువుల నిల్వలను భౌతిక నిల్వలతో సరిపోల్చి ధ్రువీకరించారు. ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించినా, లింక్డ్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయాలని రైతులను ఒత్తిడి చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఫర్టిలైజర్ యాప్, మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. అనంతరం జయపురంలో డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా వాలంటీర్లు చేపడుతున్న పంటల నమోదును పరిశీలించి, వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

## బహుజన రాజ్యాధికార యాత్ర

### నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన్ రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలోనరిగే నరేందర్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:

గారి ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార యాత్ర నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నడుస్తోంది ఈ సందర్భంగా నరిగే నరేందర్ మాట్లాడుతూ నూటికి 85% బహుజనులు ఏకం కావాలని ఆయన తెలియజేశారు
స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయిన బహుజనులు విద్యకు వైద్యానికి భూములకు అందనంత దూరంగా ఉన్నారు కాబట్టి అధికంగా ఉన్న బహుజనులు చట్టసభల్లో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు
బహుజన రాజ్యాధికార యాత్ర ఉద్దేశం బహుజనులు చట్టసభల్లో ఉండాలని ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం అందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి మన ఓటు మనం వేసుకునే విధంగా ఉండాలి అప్పుడే మనకు రాజ్యం వస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి.ఎం.పి పార్లమెంట్ ఇంచార్జ గడ్డం విజయ్ ,సోషలిస్ట్ కూటమి రాష్ట్ర కార్యదర్శి ,జిలకర బాలస్వామి, వెంకటయ్య ,రాములు ,లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు

# పేట మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




చిలకలూరిపేట పట్టణ మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్ (పునర్విభజన) జాబితా ప్రకారం పట్టణాన్ని మొత్తం 48 వార్డులుగా విభజించారు. ఈ జాబితాలో ప్రతి వార్డు పరిధిలోని డోర్ నంబర్లు, ఆ వార్డు జనాభా మరియు ఓటర్ల వివరాలను స్పష్టంగా పొందుపరిచారు.
మొత్తం జనాభా మరియు ఓటర్లు తాజాజాబితాప్రకారంచిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా 1,01,398 గా నమోదు అయింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 86,460 గా నిర్ధారించారు.
జాబితాలోని గణాంకాలను పరిశీలిస్తే, 46వ వార్డులో అత్యధికంగా 2,495 మంది జనాభా ఉన్నారు. అదేవిధంగా 16వ వార్డు మరియు 45వ వార్డుల్లో 2,450 చొప్పున జనాభా ఉన్నారు. ఇక అత్యల్ప జనాభా విషయానికి వస్తే, 35వ వార్డులో 1,700 మంది మాత్రమే ఉన్నారు.
ఓటర్ల పరంగా చూస్తే, 16వ వార్డులో అత్యధికంగా 2,298 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మరోవైపు 20వ వార్డులో అత్యల్పంగా కేవలం 1,219 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. సగటున మెజారిటీ వార్డులలో 1,500 నుంచి 2,000 మధ్య ఓటర్లు ఉండేలా ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది.
ఒకటో వార్డు మొదలుకొని 48వ వార్డు వరకు ప్రతి ఇంటిని పకడ్బందీగా డోర్ నంబర్ల ఆధారంగా వార్డుల్లోకి చేర్చారు. ఉదాహరణకు 1వ వార్డు పరిధిలోకి 1-1 నుండి 1-90 వరకు మరియు 1-795 నుండి 1-1289 వరకు ఉన్న డోర్ నంబర్లను చేర్చగా, 48వ వార్డులో 1-91 నుండి 1-509 వరకు ఉన్న ఇళ్లను చేర్చారు. ఈ విభజన ఆధారంగానే భవిష్యత్తులో స్థానిక పరిపాలన మరియు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

# వర్షం వస్తే ఆలయం జలమయం..

## అధికారుల నిర్లక్ష్యానికి బలైన లక్ష్మీనరసింహస్వామి ఆలయం

**- కొమరవెల్లిపాడు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోకి వర్షపు నీరు**
**- గర్భగుడిలోకి చేరుతున్న నీరు.. పట్టించుకోని ఆలయ అధికారులు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




చిలకలూరిపేట:కొమరవెల్లిపాడులోనిశ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వర్షపు నీరు గర్భగుడిలోకి చేరుతున్నా సంబంధిత ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారీ ఆలయ ప్రాంగణంలో నీరు నిలిచి, చివరకు గర్భగుడిలోకి చేరుతున్న పరిస్థితి నెలకొంది.
ప్రతిరోజూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకునే పవిత్ర ఆలయంలో కనీస వసతులు కూడా లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం జరగాల్సిన దీపారాధనకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆలయ నిర్వహణ తీరుపై భక్తులు ప్రశ్నిస్తున్నారు.
గర్భగుడిలోకి వర్షపు నీరు చేరుతున్న విషయం తెలిసినా ఆలయ అధికారులు, ఈవో స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని భక్తులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆలయంలోకి వర్షపు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ఆలయ పరిశుభ్రత మరియు నిత్య పూజా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం

## ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అన్నారు. మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. రంగురంగుల రసాయనిక విగ్రహాలను చెరువులు, నదులు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం పెరిగి పర్యావరణానికి తీవ్రనష్టంకలుగుతుందనితెలిపారు. ప్రకృతినికాపాడటంమనందరి బాధ్యతఅని, భావితరాలకుస్వచ్ఛమైనపర్యావరణాన్నిఅందించేందుకు మట్టిగణపతివిగ్రహాలనేవినియోగించాలనిసూచించారు. పర్యావరణ హితంగావినాయకచవితివేడుకలనునిర్వహించి, ఇతరులకుకూడాఆ దర్శంగానిలవాలనికేతావత్‌బీల్యానాయక్‌కోరారు. మట్టిగణపతినేపూజిద్దాండపర్యావరణాన్నికాపాడేయజ్ఞంలోభాగమవుదాండప్రకృతినిపరిరక్షిద్దాం..భావితరాలనుకాపాడుదాం."అని అన్నారు. అలాగే వర్షం కురిసె సమయాన అన్ని మండపాలలో విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అందరు కలిసి మెలసి నవ రాత్రులు భక్తి శ్రద్ధలతో ఈ పండుగను పురస్కరించుకోవాలని కేతావత్ బీల్యా నాయక్ అన్నారు...

# వేల్పూర్: ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి ఎస్ఐ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




వేల్పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లోశనివారం మీడియా సమావేశం నిర్వహించారు. వినాయక చవితి, దేవీ నవరాత్రి పండగల నేపథ్యంలో ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ ఈ పండగలనుప్రశాంతమైనవాతావరణంలోభక్తిశ్రద్ధలతోనిర్వహించుకోవాలనిసూచించారు. వినాయకమండపాలు దుర్గ మాత మండపలు ఏర్పాటు ముందస్తు తప్పనిసరి తీసుకోవాలని మండపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డీజే లను నిర్ణీత పరిమితిని మించి వినియోగించరాదని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. యువత మద్యం సేవించి గొడవలకు దిగరాదని ఎస్సై హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ప్రతిమండపంవద్దసీసీకెమెరాలుఏర్పాటుచేసుకోవాలనిసూచించారు. మతసామరాస్యాన్ని కాపాడుతూ అందరూ సమన్వయంతోఉత్సవాలనువిజయవంతంగా నిర్వహించాలని. వేల్పూర్ ఎస్సై సంజీవ్ తెలిపారు.

# నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ తెలిపారు.

# శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు..

**- భక్తుల సౌకర్యార్థం కొరకు కొండపైకి ప్రత్యేక బస్సులు**
**- ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా పూర్తిగా ఆన్లైన్ సర్వీస్**
**- నల్లమల దేవాలయ పర్యాటక ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకరించాలి..**
**- గౌరవ MLA డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి సహకారంతో ఉమామహేశ్వర దేవాలయం మరింతగా అభివృద్ధి..**
**- దేవాలయాలపై అనవసర అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తారు భక్తులు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13

విలేకరులు సమావేశం లో మాట్లాడుతున్న....శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు దాశరథి పవన్‌గండికోట దశరథం మంత్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులుచింతల రాజగోపాల్ఎల్లికంటి శ్రీనివాసులు
తెలంగాణ రాజ్యాధికార పార్టీ పేరుతో కొంతమంది వ్యక్తులు నాయకులుగా చలామణి అవుతూ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అనవసరమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు..
గౌరవ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి సహకారంతో, దేవస్థానం చైర్మన్ బిరం మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి సుమారు రూ. 4 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నవి పేర్కొన్నారు.
ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు..
ముఖ్యంగా కొండపై ఉన్న దేవాలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిపై కూడా కొంతమంది కావాలనే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.
భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద ఆన్‌లైన్ సేవలు, దేవాదాయ శాఖకు సంబంధించిన సేవలు, ఇతర మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు
దేవస్థానం చైర్మన్ బిరం మాధవరెడ్డి గారు ఆలయ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా చేసుకుని అనునిత్యం పనిచేస్తున్నారని, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారితో పాటు ఎంపీ, మంత్రులు, ప్రభుత్వ శాఖల సహకారంతో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, ఉమామహేశ్వరాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
బస్సుల ఏర్పాటు, టికెట్ల విషయంలో కొంతమంది కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు..
భక్తులు నుంచి వచ్చినటువంటి విరాళాలను ఆన్లైన్లో నమోదు చేసి వారికి రసీదు ఇవ్వడం జరుగుతుంది...
అంతా పక్కా పారదర్శకంగా ఉంది
ప్రజలకు వాస్తవాలను వివరించి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ..
ఈ కార్యక్రమంలో, శివ, వినోద్, వెంకటేష్, అంజి పాల్గొన్నారు

# అటకెక్కిన నాల్గవ నంబర్ ప్లాట్ ఫారం గోడనుకట్టి చేతులు దులుపుకున్న అధికారులు

## శంతన్ రామరాజు రాష్ట్ర కార్యదర్శి, జాతీయ బిసి సంక్షేమ సంఘం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో నంబర్ ప్లాట్ ఫారం అటకెక్కినట్టేనని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఈవిషయంలో సంబంధిత అధికారుల తీరును నిరసిస్తూ ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ దక్షిణమధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ లో భాగంగా మహబూబాబాద్ స్టేషన్ ఉందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌కిందరైల్వేనవీకరణ జరుగుతోందాన్నారు. మూడో లైన్ ఆగమణంతో రైల్వేస్టేషన్ రూపురేఖలే మారిపోయిన దరిమిలా నాల్గో నంబర్ ప్లాట్ ఫారం నిర్మించాల్సి ఉందన్నన్నారు. దీని స్థానంలో గోడకట్టి అధికారులు చేతులు దులుపుకున్నారని వాపోయారు. రైలెక్కాలంటే బ్రిడ్జి మెట్లు ఎక్కి దిగాల్సిన దుస్థితి నెలకొందని అసహనం వెలిబుచ్చారు దీంతో వృద్దులు, గర్భిణీస్త్రీలు,వికలాంగులు, స్థూలకాయులు, గుండె జబ్బుల రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మొదట 150 మీటర్లతోబేబీప్లాట్‌ఫారంనిర్మించాలనేప్రతిపాదనవున్నా కూడాఅధికారులుపట్టించుకోకుండాఅడ్డుగోడనిర్మించారన్నారు.నాలుగో లైను వస్తోందని అతర్వాతనే నాలుగో ప్లాట్ ఫారం నిర్మిస్తారని ప్రజాప్రతినిధులు చెప్తున్నారన్నారు. అయితే ఆలైను రావడానికి ఇంకో నాలుగైదేండ్లు సమయం పడుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇలా అధికారులకు ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయ లోపంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వెళ్ళగక్కారు. ప్రతిరోజూ పలురైళ్ళ రాకపోకలు, నాలుగైదు వేలమంది ప్రయాణికులతో సుమారు ఆరులక్షల రూపాయల ఆదాయం సమకూరుతోందనిఅన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులతో రైల్వేస్టేషన్ నిత్యం రద్దీగ ఉంటుందని అలాంటప్పుడు పూర్తి స్థాయిలో మౌలికవసుతుల కల్పన అత్యావశ్యకమని అన్నాడు. రైలు నిండాలన్నా, ఖాళీ కావాలన్నా ఈ స్టేషనే ప్రతిపదిక అని అన్నారు. ఇంత రద్దీ గల స్టేషన్లో పూర్తిస్తాయి ఫ్లాట్ ఫారాలు, స్టేషన్ పై కప్పులు, ఎస్కలేటర్ల నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే పట్టణాన్ని రెండుగా చీలుస్తున్న రైల్వే స్టేషన్ కు ఇరువైపులా పాధాచారుల వంతెన కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. పనులజాప్యం పట్ల విచారం వ్యక్తంచేశాడు. అదేవిదంగా క్లబ్ దగ్గర కూడా ఒక గేట్ ను ఏర్పాటు చేసినట్లయితే శ్రీనివాస్ టాకీస్ వైపు కొంచం రద్దీ తగ్గుతుందని సూచించారు. ముమ్మందు అదనపు రైళ్ల హల్టింగ్ ని దృష్టిలో పెట్టుకొని రైల్వే అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చెయ్యాలన్నారు. వీరిద్దరి సమన్వయ లోపానికి నిదర్శనం రైల్వే అండర్ బ్రిడ్జి అసంపూర్ణ నిర్మాణం, రైవ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి విడుదలైన 56కోట్ల నిధుల వాపస్ తో పాటు ఇల్లందు కురవి రోడ్లను కలుపుతున్న తలాతోక లేని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలని ఎడ్డీవా చేశారు. ఈనిర్మాణాలతో ప్రజలు నిత్యం నరకం చూడడమే కాకుండా ప్రాణనష్టం జరగడం కూడా దారుణమన్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో గాయకులు ఆరిపాక రాజేష్, తెలంగాణ ఉద్యమ నాయకులు కరాటే ఖాజా, గంగాధరి బాలరాజు, మహ్మద్ సాధిక్, తోట శ్రీనివాస్, కన్నబాబు, కేతమ్మ, నిర్మల, లక్ష్మి, భాగ్యమ్మ, లలిత, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీకొన్న కారు.. డ్రైవర్ అక్కడికక్కడే మృతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




కీసర ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నంబర్ 8 సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు ఉదయం 11 గంటల సమయంలో షామీర్‌పేట్ నుంచి పెద్ద అంబర్‌పేట్ వైపు వెళ్తున్న మహీంద్రా ఎక్స్ యు వి 700 కారు ఓవర్ స్పీడ్ తో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అలేటి శిరీష్ కుమార్ (38) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు వనస్థలిపురం ఫేజ్-1 కాంప్లెక్స్‌లో నివాసం ఉంటూ సీసీటీవీ కెమెరా డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన కారు నంబర్ టీస్ 07జేవై 3123, లారీ నంబర్ టీజీ 07 డబ్ల్యూ 1296గా పోలీసులు గుర్తించారు. ఘటనపై కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గం లో మట్టి వినాయకులు పంచడం కార్యక్రమం

## జరిగింది ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పూజించాలని కోరారు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13




ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని పోచమ్మ దేవాలయం వద్ద సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆడం సంతోష్ కుమార్ ముఖ్య అతిధి వచ్చి మట్టి వినాయక విగ్రహాలులి పంచడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు ఈ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్, మరియు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అఫీషియల్ స్పోకెన్ పర్సన్ శ్రీమతి( శిల్పచారి,) కాంగ్రెస్ పార్టీడివిజన్ప్రెసిడెంట్ బెన్నఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ అభివృద్ధికి బ్రేకులు వేయాలి

## ఆంథ్రోపిక్ సీఈఓకు మస్క్, ఆల్ట్‌మన్ మద్దతు..

**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్13 :**

ప్రపంచాన్ని మార్చేస్తుందని భావిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధి వేగంపై ముగ్గురు ప్రముఖ టెక్ దిగ్గజాలు ఒకే అభిప్రాయానికి వచ్చారు. ఏఐ మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంత తగ్గించాల్సిన అవసరం ఉందని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పిలుపునిచ్చారు. ఈ సూచనకు ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్, ఎక్స్‌ఏఐ అధినేత ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. ఏఐ రంగంలో తీవ్రంగా పోటీ పడుతున్న ఈ ముగ్గురు కీలక నాయకులు భద్రత విషయంలో ఒకే వైపు నిలిచారు. ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ తన తాజా బ్లాగ్‌లో ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పురోగతి ఆగిపోవాలని తాను కోరుకోవడం లేదని, అయితే అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగానికి అనుగుణంగా భద్రతా వ్యవస్థలు అభివృద్ధి చెందేందుకు సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు ( ఆంథ్రోపిక్ ప్రత్యర్థి సంస్థ అయిన ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ కూడా అమోడెయ్ అభిప్రాయాన్ని సమర్థించారు. 'నేను డారియోతో ఏకీభవిస్తున్నాను. మనం ఫ్రాంటియర్‌ను కొంత నెమ్మదిగా ముందుకు తీసుకెళ్లాలి' అని ఆల్ట్‌మన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. స్వతంత్ర భద్రతా పరిశీలకులకు తమ సంస్థలో




ఉద్యోగుల స్థాయిలో యాక్సెస్ కల్పించే విధానాన్ని ఓపెన్‌ఏఐ కూడా అనుసరించనున్నట్లు ఆయన తెలిపారు. అంటే అత్యంత అధునాతన ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్న సంస్థల భద్రతా విధానాలను బయటివారు స్వతంత్రంగా పరిశీలించే అవకాశం కల్పించాలన్నది ఈ ప్రతిపాదనలో కీలక అంశం ప్రపంచ సంపన్నుడు ఎలాన్ మస్క్ కూడా అమోడెయ్‌కు మద్దతు తెలిపారు. 'డారియో చెప్పింది నిజమే' అంటూ మస్క్ స్పందించారు ఏఐ సామర్థ్యాల అభివృద్ధి వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముందుగా భద్రతా ప్రమాణాలను బలోపేతం చేసి, ఆ తర్వాత అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్ల అభివృద్ధిని కొనసాగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఈ ముగ్గురూ ఏకాభిప్రాయానికి వచ్చినట్టు కనిపిస్తోంది.

# జనసేనలోకి నెక్కంటి టీమ్

## 16 మంది మాజీ కౌన్సిలర్లు,జనసేనాలోకి చేరుతున్నట్లు వెల్లడి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పెద్దాపురం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలుశ్రమించి, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, జగ్గంపేట నియోజకవర్గ క్రియాశీలక పరిశీలకుడిగా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్గా కీలక బాధ్యతలునిర్వహించిన ప్రముఖ నాయకుడు నెక్కంటి సాయిప్రసాద్ కొన్ని వ్యక్తిగత కారణాలతో వైఎస్సార్సీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి, త్వరలోనే జనసేన పార్టీలో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు.ఆయనతో పాటు నియోజకవర్గ పరిధిలోని 16 మంది మాజీ కౌన్సిలర్లు, టౌన్ యూత్ ప్రెసిడెంట్, వివిధ విభాగాల ఇన్చార్జిలు, వందలాది మంది ముఖ్య అనుచరులు సైతం పార్టీకి ముకుమ్మడిగా రాజీనామా చేసి జనసేన బాట పట్టారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, నిబద్ధత, నిస్వార్థ రాజకీయాలు, పార్టీ ఆశయాలు మరియు సిద్ధాంతాలకు సంపూర్ణంగా ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటికే జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలతో సంప్రదింపులు పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా,పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమక్షంలో భారీ సంఖ్యలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు ఆయన తెలిపారు.తాము జనసేనలో చేరుతున్నామన్న విషయం తెలిసిన వెంటనే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలంటూవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పెద్దలు, నాయకులు పలుమార్లు తమపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారని, అయితే ప్రజలకు ఉత్తమ సేవలందించే దిశగా ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పవన్ కళ్యాణ్ ఆశయాలపై ఉన్న ప్రగాఢ విశ్వాసంతోనే ఈ దృఢమైన నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని ఆయన తేల్చిచెప్పారు. అయితే తమ చేరికను ఏమాత్రంజీర్ణించుకోలేకపోతున్న కొంతమంది వైఎస్సార్సీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగానే తమపై, అలాగే జనసేన పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులపై నిరాధారమైన



అవాస్తవాలను ప్రచారం చేస్తూ, సామాజిక మాధ్యమాల వేదికగా నీచమైన బురదజల్లే రాజకీయాలకుపాల్పడుతున్నారని తీవ్రస్థాయిలోమండిపడ్డారు.ప్రజలు,కార్యకర్తలు ఇలాంటి దుష్ప్రచారాలను,చిల్లర మాటలను ఏమాత్రం నమ్మవద్దని,ఎవరు ఏం మాట్లాడుతున్నారో గమనిస్తూనే నిజా నిజాలను నిష్పాక్షికంగా తెలుసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయంగా తమపై గానీ, జనసేన నాయకులపై గానీ హద్దులు దాటి అనవసర ఆరోపణలు,అవాస్తవ నిందలు, వ్యక్తిగత దూషణలు చేస్తే ఎంతమాత్రం చూస్తూ ఊరుకునేది లేదని, మౌనంగా ఉండే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. గతంలో ఎవరు అవినీతికి పాల్పడ్డారు, ఎవరెవరు ఏ విధమైన అక్రమాలకు పాల్పడ్డారనే విషయాలకు సంబంధించి తమ వద్ద తిరుగులేని ఆధారాలు, పక్కా సాక్ష్యాలు ఉన్నాయని, అవసరమైన సరైన సమయంలో వాటన్నింటినీ ప్రజల ముందు ఉంచి వారి అసలు స్వరూపాన్ని బట్టబయలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. తాము తీసుకున్న ఈ కీలక నిర్ణయం ఎవరిపైనా ద్వేషంతోనో, వ్యక్తిగత కక్షలతోనో తీసుకున్నది ఎంతమాత్రం కాదని,

ఇది ముమ్మాటికీ తమ భవిష్యత్ రాజకీయ ప్రయాణం, ప్రజా శ్రేయస్సు, ప్రాంత సమగ్ర అభివృద్ధి మరియు పవన్ కళ్యాణ్ ఆశయసాధన కోసమేనని స్పష్టం చేస్తూ,రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలందరి సంపూర్ణ ఆశీస్సులు, జనసేన పార్టీ అగ్ర నాయకులు, శ్రేణులసహకారం తమకు ఎల్లప్పుడూ ఉండాలని నెక్కంటి సాయిప్రసాద్ ఆకాంక్షించారు.

# మట్టి వినాయకుడే మేలైన మార్గం.. మియాపూర్‌లో పర్యావరణహిత వినాయక చవితికి శ్రీకారం

## మూడు కాలనీల్లో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**

మియాపూర్: పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను కొనసాగిస్తూ వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మియాపూర్, మక్త మహబూబ్‌పేట్ డివిజన్ల పరిధిలోని సాయిరాం నగర్, జనప్రియ వెస్ట్ సిటీ, ఆరోబిందో కాలనీలలో స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, యువత, మహిళలు, కాలనీ సభ్యులతో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సంప్రదాయాలను గౌరవించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మట్టి విగ్రహాల వినియోగం ద్వారా నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని, పండుగల సందర్భంగా తీసుకునే బాధ్యతాయుత నిర్ణయాలు భావితరాలకు పరిశు భ్రమైన వాతావరణాన్ని అందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

"భక్తితో వినాయకుడిని ఆహ్వానిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని పరిరక్షిద్దాం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితిని ప్రోత్సహించాలని కోరారు.

కార్యక్రమాల్లో సాయిరాం నగర్, జనప్రియ వెస్ట్ సిటీ, ఆరోబిందో కాలనీలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీ వాసుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది.

# నెలాఖరుకు సిరిసిల్ల సీఎం రేవంత్ రెడ్డి

## కేటీఆర్ టార్గెట్ గా రేవంత్ స్కెచ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**

తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు, ఎర్రవల్లిలో పసుపు నీళ్ల అంశంతో ప్రజల్లో పల్చబడిన బీఆర్ఎస్ పై విరుచుకుపడేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. అసెంబ్లీ వేదికగా 22-ఏ అంశంలో గత బీఆర్ఎస్ నిర్వాకం, భూ దోపిడీ, నిషేధిత జాబితాలో పెట్టి భూములను అనుయాయులకు కట్టబెట్టిన తీరుతో డిఫెన్సోపడిన బీఆర్ఎస్ ను మరింత ఇరుకునే పెట్టేలా ఈ నెల చివరిలోనే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16తో ముగుస్తున్నాయి. ఆ తర్వాత బీఆర్ఎస్ ను మరింత కార్నర్

చేసేలా కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నది. అందులో భాగంగానే ఈ నెల చివరకు సిరిసిల్లలో భారీ బహిరంగసభ పెట్టి కేటీఆర్ సహా బీఆర్ఎస్

నిర్వాకాన్ని ఎండగట్టాలని సీఎం భావిస్తున్నారు. సిరిసిల్ల, సిద్దిపేట

దండ యాత్ర చేస్తానని ప్రకటించి కేటీఆర్, హరీశ్ రావు గుండెల్లో ఇప్పటికే గుబులు సృష్టించారు. వేధింపుల కేసుతో డైలమాలో ఉన్న ఆ నేతలకు రానున్న రోజుల్లో మరింత షాక్ సీఎం రేవంత్రెడ్డి ఆలోచన చేస్తున్నారు. 22-ఏ భూముల విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెడదామని భావించిన వారిద్దరికీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదాహరణలను ప్రస్తావించి గుక్క తిప్పుకోకుండా చేశారన్నది పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభిప్రాయం.

**సిరిసిల్లలో కేటీఆర్కు షాక్ ఇచ్చేలా రేవంత్ ప్లాన్**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లలో కేటీఆర్కు షాక్ ఇచ్చేలా ఇప్పటి నుంచే సీఎం రేవంత్ పావులు కదపనున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్కడ కేటీఆర్ గెలిచే అవకాశం లేకుండా పొలిటికల్గా ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేయడం మీద సీఎం దృష్టి సారించారు. ఈసారి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్ష స్థానం లేకుండా చేస్తానని, కాంగ్రెస్ 90 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి పలు మార్లు వ్యాఖ్యానించారు. కేటీఆర్ ను మరోసారి సిరిసిల్లలో గెలవనీయకుండా చేసే లక్ష్యంతోనే ప్రత్యేకంగా ఆ సెగ్మెంట్ పై సీఎం ఫోకస్ పెట్టనున్నారు. బతుకమ్మ చీరల గోల్మాల్ మొదలు అనేక విషయాల్లో సిరిసిల్ల అంశాన్ని ప్రస్తావించి కేటీఆర్ ఇమేజ్ ను ప్రజల్లో డ్యామేజ్ చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నది. నేరెళ్ల ఇసుక మాఫియా ఆగడాల మొదలు దళితులను లారీలతో తొక్కి చంపించారన్న ఆరోపణల వరకు అన్నింటినీ సిరిసిల్ల సభ వేదికగా సీఎం ప్రస్తావించే అవకాశమున్నది. ఇటీవల నకిరేకల్లో జరిగిన సభ వేదికగా కేటీఆర్కు, హరీశ్రావుకు ఓపెన్ చాలెంజ్ చేసిన

సీఎం రేవంత్ రెడ్డి కాచుకో అంటూ వారిని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నెల చివర్లో జరిగే సిరిసిల్ల బహిరంగసభను సీఎంతో పాటు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ సహా విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భారీ స్థాయి ఏర్పాట్లు చేయడంపై దృష్టి పెట్టనున్నారు.

**సిరిసిల్ల, సిద్దిపేట సెగ్మెంట్స్ స్పెషల్ ఫోకస్**

గత ప్రభుత్వం చాలా నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేసి కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట్లను మాత్రమే అభివృద్ధి చేసిందని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీల్లో బలమైన అభిప్రాయం ఉన్నది.

ఇతర నియోకవర్గాలతో పోలిస్తే ఈ మూడింటికే భారీ స్థాయిలో నిధులు మంజూరయ్యాయని, డెవలప్మెంట్ వర్క్స్ ఎక్కువగా ఆ మూడు చోట్లే జరిగాయని గత ప్రభుత్వంలోనే చాలామంది ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో 2014-23 మధ్యకాలంలో ఈ మూడు నియోజకవర్గాల్లో ఎక్కడెంత నిధులను ప్రభుత్వం కేటాయించిందో సిరిసిల్ల సభ వేదికగా సీఎం ప్రస్తావించే అవకాశముందని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఇతర

నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేసి కేవలం ఆ మూడింటిమీదనే ప్రభుత్వం ఎందుకు ఫోకస్ పెట్టిందో, సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపించిందో సీఎం తన స్పీచ్ ద్వారా ఎండగట్టే చాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విలువలు బతికితేనే బంధాలు బలపడతాయి

## ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పొన్నం కుటుంబం ఆదర్శం

**-వ్యవసాయం, రైతుకు విలువ ఇవ్వడంలో పొన్నం సత్తయ్య స్ఫూర్తిదాయకం**

**-కొత్త తరానికి కుటుంబ విలువలు అందించాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**

ఆస్తులు తరాలకు అందుతాయి.. కానీ విలువలు తరాలను కలుపుతాయి. కుటుంబ బంధాలు క్రమంగా బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారంతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు వక్తలు కొనియాడారు. వ్యవసాయం, రైతు సంక్షేమం, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు జీవితాంతం ప్రాధాన్యత ఇచ్చిన పొన్నం సత్తయ్య గౌడ్ ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. పొన్నం సత్తయ్య గౌడ్ 16వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీవన సాఫల్య పురస్కారాల కార్యక్రమం విలువలకు వేదికగా మారింది.

**వ్యవసాయమే గ్రామీణ జీవనానికి ఆధారం**

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ సమాజంలో వ్యవసాయానికి, రైతుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వ్యవసాయానికి విలువనిస్తూ రైతు జీవితాన్ని గౌరవించిన వ్యక్తిగా పొన్నం సత్తయ్య నిలిచారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు బలంగా ఉండేవని, కుటుంబంలో ఎవరికైనా కష్టం వస్తే మరొకరు అండగా నిలిచేవారని గుర్తుచేశారు. పెద్దలు తమ అనుభవాలను చిన్నవారికి పంచుకోవడం, చిన్నవారు తమ సమస్యలను పెద్దలతో చెప్పుకోవడం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనమన్నారు.

**బంధాలు బలహీనమైతే.. సమాజంపైనా ప్రభావం**

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతుండటంతో కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయని, దాని ప్రభావం సమాజంపైనా పడుతోందన్నారు. ఒంటరితనం, అసంతృప్తి, కుటుంబ సమస్యలు పెరుగుతున్న పరిస్థితుల్లో మానవ సంబంధాలు, కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పొన్నం సత్తయ్య జీవితం కుటుంబ విలువలు, మానవత్వం, వ్యవసాయం పట్ల నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.

**పొన్నం కుటుంబం.. విలువలకు ప్రతిరూపం**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పొన్నం కుటుంబంతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పుడూ ప్రేమ, ఆప్యాయతలతో అందరినీ పలకరిస్తూ ఉంటారని, కాంగ్రెస్‌లోని ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులను సోదరభావంతో కలుపుకుపోయే నాయకుడిగా ఉన్నారని చెప్పారు. పొన్నం సత్తయ్య చూపిన మార్గం, కుటుంబ విలువలు నేటికీ కుటుంబంలో కొనసాగుతున్నాయని, ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా, ప్రేమగా ఉండటం ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమన్నారు. కుటుంబ సభ్యుల



మధ్య ప్రేమ, ఆప్యాయతలు, పరస్పర సహకారం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని, తండ్రి ఆశయాలను కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటు పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య, శిక్షణ, అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు, విదేశీ విద్యకు పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. పేదలు, బలహీన వర్గాల కోసం చేస్తున్న సేవల వల్ల ప్రభాకర్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, సేవాభావమే అందుకు కారణమన్నారు.

'జై తెలంగాణ' నినాదం నుంచి మంత్రి స్థాయికిమంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్‌లో పోరాట స్ఫూర్తిని నింపి, ఎక్కడ ఉద్యమం జరిగినా ముందుండేవారని తెలిపారు. పార్లమెంట్‌లోనూ బలంగా 'జై తెలంగాణ' నినాదాన్ని వినిపించారని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తి, ప్రజల పట్ల నిబద్ధతలో పొన్నం సత్తయ్య విలువల ప్రభావం కనిపిస్తోందన్నారు.

**రైతు గౌరవమే నాకు దక్కిన గౌరవం**

వ్యవసాయ పురస్కార గ్రహీత, వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ తనకు దక్కిన పురస్కారం వ్యక్తిగత గౌరవం కాదని, తెలంగాణ రైతులకు దక్కిన గౌరవమన్నారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని, చిన్ననాటి నుంచే వ్యవసాయంతో అనుబంధం ఉందన్నారు. రైతుల అప్పులు, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు రైతులు, చిన్న రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావించారు. రైతులు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని, రైతు సంఘాలు, ఎఫ్‌పీవోల ద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

ఐదో ఏడాది నుంచి వ్యవసాయానికీ పురస్కారం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తున్నామని తెలిపారు. గత ఏడాది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనతో ఈ ఏడాది నుంచి వ్యవసాయ రంగాన్ని కూడా పురస్కారాల్లో చేర్చామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రైతుల సమస్యల కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎం. కోదండరెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిపారు. సాహిత్య రంగంలో వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగంలో గొట్టె కనకవ్వలను సత్కరించారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారాన్ని అందించారు.

**తల్లిదండ్రులు ఇచ్చేది ఆస్తి కాదు.. విలువలు**

తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోయినా తమకు విద్య, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పించారని పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తమకు వ్యవసాయం విలువ, రైతు కష్టం తెలుసునని పేర్కొన్నారు. తండ్రి పేరుతో కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

**తండ్రి కష్టం.. పిల్లల విజయాలుగా**

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పొన్నం సత్తయ్య తన జీవితాన్ని వ్యవసాయంతో పాటు పిల్లల భవిష్యత్తు కోసం అంకితం చేశారని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యవసాయ పనులు చేస్తూనే పిల్లలను ఉన్నతంగా చదివించాలనే దూరదృష్టితో వ్యవహరించారని తెలిపారు. ఆయన ముగ్గురు కుమారులు వివిధ రంగాల్లో రాణించడం తండ్రి కష్టం, విలువలకు ప్రతిఫలమన్నారు.

ఆస్తులకంటే విలువలే గొప్ప వారసత్వం

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే గొప్ప వారసత్వం ఆస్తులు కాదని, మంచి ఆలోచనలు, ధైర్యం, విలువలు, కష్టాలను ఎదుర్కొనే శక్తి అని అన్నారు. కుటుంబం ఇచ్చే మానసిక బలం కష్టకాలంలో ఎంతో అవసరమని చెప్పారు. కుటుంబాల్లో ప్రేమ, గౌరవం, సహకారం పెరిగితే సమాజంలోనూ శాంతి, సామరస్యం పెరుగుతాయని అన్నారు.

**ప్రతిభకు గుర్తింపు.. సమాజానికి స్ఫూర్తి**

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులతో పాటు సంస్కారం, సంప్రదాయం, సానుభూతి, మానవత్వాన్ని అందిస్తారని అన్నారు. ప్రస్తుతం మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని, కుటుంబ కలహాలు, హింస పెరుగుతున్న పరిస్థితుల్లో తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యత మరింత అవసరమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ పొన్నం సత్తయ్య మానవ విలువలు, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను తరతరాలకు అందించాలనే ఉద్దేశంతో పురస్కారాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.

సాహిత్య పురస్కార గ్రహీత వెలిచాల కొండల్‌రావు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం, అభిప్రాయాలు, ఆలోచనలకు ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భిన్నమైన భావాలు, సిద్ధాంతాలకు చెందిన వ్యక్తులు ఒకే వేదికపై కలవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు.

**విలువలకు వేదికగా.. సేవలకు గుర్తింపుగా**

పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాలు-- 2026లో వ్యవసాయ రంగానికి ఎం. కోదండరెడ్డి, సాహిత్య రంగానికి వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగానికి గొట్టె కనకవ్వలను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పొన్నం కుటుంబ సభ్యులు, అభిమానులు, సాహిత్య, కళా, వ్యవసాయ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ




త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరాభవనామ సంవత్సర భాద్రపద శుద్ధ చవితి వినాయక చవితి పండుగ సందర్భంగా నగర పాత్రికేయులకు వినాయక ప్రతిమలు,పూజా పుస్తకాలు,స్వీట్స్ పంపిణీ చేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డెంకాడ మోహన్ మాట్లాడుతూ ప్రతి పండుగ సందర్భంగా నగర పాత్రికేయులకుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఆదివారం కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తరపున వినాయక చవితికి సంబంధించిన విగ్రహం, పూజా పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బీజేపీ నాయకులు చెక్కా రమేష్ విగ్రహాలు,రాజ్ జ్యుయలరి వారు పూజ పుస్తకాలు,గోకుల్ జ్యోతి ఎడిటర్ ఈగల లక్ష్మీనారాయణ యాదవ్ స్వీట్స్ సమకూర్చారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాకినాడ ప్రజలు,పాత్రికేయ సోదరులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలు ఆనందంగా, భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించుకోవాలనిసూచించారు.కార్యక్రమం లో శ్రీధర్, సాయి, ఆకెళ్ళ శ్రీనివాస్, గుండు శ్రీనివాసరావు,రాజేష్,సతీష్,రఘు, ప్రసాద్, బన్నీ, మహేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండాలి: కలెక్టర్

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13

గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు కృషి చేయాలిసిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీసెంటర్నిర్మాణపనులపైఅధికారులకుదిశానిర్దేశం .మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 12.09.26 మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బందువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు.ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.అత్యవసర మెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్ను నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ



ఉండకుండాచర్యలుతీసుకోవాలని సూచించారు.అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# వినాయక చవితికి డీజేలకు అనుమతులు ఇవ్వొద్దు.. శబ్ద కాలుష్యాన్ని అరికట్టాలి: డీవైఎఫ్ఐ

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

రాబోయే వినాయక చవితి సందర్భంగా డీజే కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకుండా, అధిక శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మధు కోరారు. ఈరోజు ఉదయం మధిర టౌన్ లోనే బోడెపూడి భవన్ లో జరిగిన టౌన్ డివైఎఫ్ఐ కమిటీ సమావేశం కి ముఖ్యఅతిథిగా హాజరైన బొడ్డు మధు యువతలో గంజాయి డ్రగ్స్ మద్యాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాబోయే వినాయక చవితి సందర్భంగా డీజే లకు అధిక సౌండ్ పొల్యూషన్ కు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఈ మేరకు 12.09.26 మధిర టౌన్ సీఐ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ డీజేలు, అధిక శబ్దాలతో నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యువతపై



డీజే సంస్కృతి ప్రతికూల ప్రభావం చూపుతోందని, కొందరు యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాల ప్రభావంతో గొడవలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. అధిక శబ్ద కాలుష్యం వల్ల మానసిక ఒత్తిడి, నిద్రలేమి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారిపై అధిక శబ్దం మరింత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని డీజే కార్యక్రమాలపై నియంత్రణ విధించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకూడదని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐకి విజ్ఞప్తి చేశారు.యువత భవిష్యత్తును కాపాడేందుకు మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంతోపాటు, అధిక శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు పోలీసులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బొడ్డు మధు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్రనపు మధు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సైదులు టౌన్ నాయకులు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవరోజు మొగల్తూరు మండలం పలు గ్రామాల్లో భక్తులకు పదివేల మట్టి వినాయకుని ప్రతిమలు పూజా పుస్తకములు పంపిణీ చేసిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు సమాజ సేవకురాలు ప్రముఖ న్యాయవాది పిప్పళ్ళ సుప్రజ

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

మొగల్తూరు వినాయక చవితి పండగ సందర్భంగా నరసాపురం నియోజకవర్గం పలు గ్రామాల్లో మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటి పాలెం గ్రామంలో భక్తులకు మట్టి వినాయకుడు ప్రతిమలు, పూజా పుస్తకాలు, నరసాపురం పట్టణానికి చెందిన సమాజ సేవకురాలు, జనసేన పార్టీ వీర మహిళ, ప్రముఖ న్యాయవాది పిప్పళ్ళ సుప్రజ ఆమె భర్త సురేష్ బాబు, కుమార్తె రేషిక సహకారంతో భక్తులకు సుమారుగా పదివేల మట్టి వినాయకుని ప్రతిమలు, పూజా పుస్తకములు,ఆదివారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి భక్తులకు అందజేశారు ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను నా కుటుంబ సభ్యులతో కలిసి గత ఐదు రోజుల నుండి భక్తులకు వివిధ గ్రామాల్లో మట్టి వినాయకుని ప్రతిమలు, పూజా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు అలాగే ఈ సేవా కార్యక్రమాలు గత 15 సంవత్సరాల నుండి చేస్తున్నానని జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లో ఎవరికి ఏకష్టం వచ్చిన నావంతు సహాయసహకారాలు ఇప్పటివరకు అందించాను అన్నారు నేను ఇలా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ముఖ్యమైన కారకులైన కొణిదల పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నాను నేను ఈ సమాజ




సేవలో పాల్గొడానికి పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు అలాగే నియోజవర్గంలో సేవ చేసే స్ఫూర్తి దాతలు ఎవరైనా ఉంటే విద్యార్థిని విద్యార్థులకు, వితంతులకు, అనాథలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు బ్లైండ్స్, వృద్ధులకు,, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని అన్నారు. అలాగే ఈ మట్టి వినాయకుని ప్రతిములు భక్తులకు అందించడానికి కారణం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడటం వల్ల మట్టిలో కలుషితమై ఎన్నో ఆనారోగ్యాలకి గురవుతున్నారు అలా కాకుండా స్వచ్ఛమైన మట్టితో వినాయకుని ప్రతిమలు ఇంట్లో పూజించిన తర్వాత ఆ ప్రతిమలు నీటిలో కలిపిన తర్వాత ఎటువంటి కలుషితం అవ్వదన్నారు అందుకే తన వంతుగా భక్తులకు మట్టి ప్రతిమలు వంతుగా భక్తులకు మట్టి ప్రతిమలు అందజేశామన్నారు భక్తులు కళ్ళల్లో



ఆనందభాష్పాలు వెల్లువెత్తడంతో నాకు చాలా సంతోషంగా ఉందన్నారు భక్తులు మొదటి పండగ వినాయక చవితి చాలా సంతోషంగా చేసుకుని వాళ్ళ ఇంట్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు ఆమే ఇలాచేయడం అభినందినీయమని గ్రామ ప్రజలు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపారు, ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, పిప్పళ్ళ శాంభవి, అంబిక, సమాజ సేవకులు చేసుకుని వాళ్ళ ఇంట్లొ సుఖ సంతోషాలతొ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు ఆమే ఇలాచేయడం అభినందినీయమని గ్రామ ప్రజలు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపారు, ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, పిప్పళ్ళ శాంభవి, అంబిక, సమాజ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ రాజేందర్ రాజేందర్ యాదవ్ వినాయక విగ్రహాలు పంచడం జరిగింది







త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆడం సంతోష్ కుమార్ ముఖ్య అతిధి వచ్చి మట్టి వినాయక విగ్రహాలులి పంచడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ ప్యారిస్ విగ్రహాలకు బదులు ఈ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీడివిజన ప్రెసిడెంట్ బెన్నఆంథోనీ ప్రీథ్వీ రాజ్, టెంపుల్ శ్రీను గడ్డం మహేందర్, రూత్ క్లారి, సంతోషి, కస్తూరి తదితరులు




పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో వినాయక చవితి సందడి వినాయక విగ్రహాల కొనుగోలుకు పోటెత్తిన భక్తులు





త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చిలకలూరిపేట పట్టణంలో సందడి నెలకొంది. వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

వివిధ ఆకృతులు, పరిమాణాలు, రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. తమకు నచ్చిన విగ్రహాలను కొనుగోలు చేసేందుకు కుటుంబ సమేతంగా భక్తులు విగ్రహాల విక్రయ కేంద్రాలకు చేరుకుంటున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు, విగ్రహాల విక్రయ కేంద్రాల వద్ద సందడి వాతావరణం కనిపిస్తోంది.

వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు యువత, వివిధ సంఘాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

వినాయక చవితి సందర్భంగా భక్తుల సందడి చిలకలూరిపేటలో పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానం చేస్తోంది.

# పర్యావరణపరిరక్షణేలక్ష్యంగామట్టివి నాయకప్రతిమలనేపూజిద్దాం



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వినాయక చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న తరుణంలో, పర్యావరణ పరిరక్షణపై సర్వత్రా చైతన్యం వ్యక్తమవుతోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల కారణంగా జలవనరులు, నేల తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. జల వనరుల పరిరక్షణ: రసాయన విగ్రహాల నిమజ్జనం వల్ల చెరువులు, కుంటలు కాలుష్య బారిన పడుతున్నాయని, తద్వారా నీటి నాణ్యత దెబ్బతిని ప్రజల ఆరోగ్యం ముప్పులో పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మట్టి విగ్రహాల వైపు ప్రజల మొగ్గు: పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా రసాయన విగ్రహాలను పూర్తిగా బహిష్కరించి, కేవలం ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని పర్యావరణ ప్రేమికులు, అధికారులు పిలుపునిస్తున్నారు.

# తన మామ పేరుమీద హరీశ్ అసైన్డ్ భూమి కొనుగోలు చేశాడు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితీవ్రఆరోపణలు

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. హరీశ్‌రావు తన పదవిని, పరపతిని ఉపయోగించి వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేశారని శాసనసభ వేదికగా తీవ్రంగా ఆరోపించారు.

భూముల కొనుగోలు ఆరోపణలు: సిద్దిపేట జిల్లా వెలికట్టె గ్రామంలో తన మామ హనుమంతురావు పేరు మీద ఆరు ఎకరాల పద్దెనిమిది కుంటల అసైన్డ్ భూమిని కొనుగోలు చేశారని మంత్రి తెలిపారు. పట్టా భూమిగా మార్పు: సుమారు పన్నెండు నుండి పద్దెనిమిది కోట్ల విలువ చేసే ఈ భూమిని ఇరవై రెండు-ఏ జాబితా నుంచి తొలగించి, అడ్డదారిలో పట్టా భూమిగా మార్చుకున్నారని ఆయన



వెల్లడించారు.

# నిమ్స్ వైద్య సేవలపై సీఎం రేవంత్ రెడ్డిప్రశంసల జల్లు.. చిన్నార్లకు అద్భుతమైన ప్రాణదానం



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 13:

పుట్టుకతోనే ప్రాణాపాయకరమైన గుండె జబ్బులతో బాధపడుతున్న పందొమ్మిది మంది అమాయక చిన్నార్లకు నిమ్స్ వైద్య బృందం అత్యంత విజయవంతంగా క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించింది. ఈ అద్భుతమైన వైద్య సేవలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తూ వైద్యులను అభినందించారు.

**స్పెషల్ వైద్య శిబిరం:** సెప్టెంబర్ ఆరు నుంచి పన్నెండు వరకు నిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా నిర్వహించిన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జరీ క్యాంప్ ఎంతో విజయవంతంగా పూర్తి కావడంతో ఈ అరుదైన మైలురాయి సాధ్యమైంది. సీఎంను కలిసిన వైద్య నిపుణులు: క్యాంప్ విజయవంతమైన నేపథ్యంలో ప్రముఖ వైద్యులు డి. రమణ ధన్యపునేని, డాక్టర్ ఎం. అమరేష్ రావు తదితరులు ముఖ్యమంత్రిని కలిసి ఈ వివరాలను వివరించారు.

**అరుదైన శస్త్రచికిత్స:** ఈ వైద్య శిబిరంలో భాగంగా కేవలం రెండు కిలోల బరువు మాత్రమే ఉన్న రెండు నెలల చిన్నారి పసికందుకు సైతం వైద్యులు ఎంతో నైపుణ్యంతో శస్త్రచికిత్సను విజయవంతం చేసి పునర్జన్మ ప్రసాదించారు.

# ఇందిరమ్మ టవర్స్ ఎల్ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు ఈ వారంలోనే కేటాయింపు పత్రాలు

## 6,643 మంది క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి -- 5,521 మంది అర్హులుగా నిర్ధారణ

**బ్రోకర్లు, మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దు: వి.పి. గౌతమ్**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:
ఇందిరమ్మ టవర్స్ ఎల్ఐజీ గృహాల లక్కీ డ్రా ద్వారా మొత్తం 7,340 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, వారిలో ఇప్పటివరకు 6,643 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తికాగా, 5,521 మంది అర్హులుగా నిర్ధారించబడ్డారని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ అండ్ హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా నిర్ధారించబడిన లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు (అలాట్మెంట్ లెటర్స్ ) జారీ చేస్తామని తెలిపారు. లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయించబడుతుందా లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన మరియు అర్హత నిర్ధారణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు, మధ్యవర్తులు ఇల్లు మంజూరు చేయిస్తామని లేదా అధికారులతో మాట్లాడి సహాయం చేస్తామని చెబుతూ అమాయక లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. “గృహాల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు, మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దు. గృహాల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన అర్హతలు మరియు అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుంది” అని వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు, ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక బ్యాంకు ఖాతాకు మాత్రమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఇతర వ్యక్తులు తెలిపే ఖాతాలకు లేదా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు జమ చేయవద్దని హెచ్చరించారు. ఇల్లు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.inను సందర్శించవచ్చు లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే విశ్వసించాలని వైస్ ఛైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

## ఉజ్వల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ

హైదరాబాద్, కాచిగూడ ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 13:
వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా నివారించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బాగ్ అంబర్ పేటలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మీ మాట్లాడుతూ.. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. “మట్టి వినాయకులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదంతో



ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్, రసాయనాల వాడకాన్ని తగ్గించి ప్రకృతి సిద్ధమైన మట్టి విగ్రహాల పూజను ప్రోత్సహించన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలుపాల్గొన్నారు.

# హైదరాబాద్ జలమండలి 24 గంటల్లో ముగ్గురు

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మృతి

**-ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి**
**-- తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి**
**-మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా,**
**కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
**-తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, జలమండలి ఉద్యోగ నాయకుడు బాలకృష్ణారెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :
జలమండలి (వాటర్ వర్క్స్)లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని, ఉద్యోగ భద్రత లేకుండా తీవ్రమైన పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం, జలమండలి యాజమాన్యం తక్షణమే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. 24 గంటల వ్యవధిలో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మృతి చెందడం అత్యంత విషాదకరమైన, ఆందోళన కలిగించే ఘటన అని జేఏసీ పేర్కొంది. వరుసగా ఉద్యోగుల మృతులు సంభవిస్తున్న నేపథ్యంలో, వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, జలమండలిలో పనిచేస్తున్న వేలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత, జీతాల చెల్లింపులు, పని ఒత్తిడి తదితర అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని జేఏసీ అధ్యక్షుడు
పులి లక్ష్మయ్య, జలమండలి ఉద్యోగ నాయకుడు బాలకృష్ణారెడ్డి లు డిమాండ్ చేశారు. నేరేడ్‌మెట్--మౌలాలి ప్రాంతానికి చెందిన శ్రీహరి, పెద్దాపూర్‌కు చెందిన వినయ్, అలాగే అంత్యక్రియలు పూర్తికాకముందే మరో మీటర్ రీడింగ్ లో కుత్బుల్లాపూర్ లో పనిచేస్తున్న కిరణ్ గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదకరమని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి మృతిని జీర్ణించుకోకముందే మరొకరి మృతి సంభవించడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని తెలిపారు. మృతి చెందిన వారిలో ఇద్దరు మీటర్ రీడర్లు ఉన్నారని, ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడి, పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు కాగా ఈ మృతులకు పని ఒత్తిడే ప్రత్యక్ష కారణమని ముందస్తుగా నిర్ధారించకుండా, సమగ్ర విచారణ ద్వారా వాస్తవ కారణాలను వెలుగులోకి తీసుకురావాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీతాఫల్ మండిలో మట్టి గణపతుల పంపిణీ..

## భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని గండికోట కుమార్ పిలుపు..

సీతాఫల్ మండి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :
పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సీతాఫల్మండి డివిజన్ లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి, వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్ గండికోట కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



ప్రకృతిని కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సతీష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జైన ధర్మ విలువలు విశ్వమానవ శాంతికి మార్గదర్శకాలు

## -జైన సమాజం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13 :
జైన ధర్మం ప్రతిపాదించిన అహింస, అపరిగ్రహం, అనేకాంతవాదం వంటి శాశ్వత విలువలు నేటి ప్రపంచానికి అత్యంత అవసరమైన మార్గదర్శకాలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. మానవాళి శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధికి ఈ సిద్ధాంతాలు బలమైన పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు.నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కల్యాణకారి తపాగచ్ఛ్ వర్షావాస్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర జైన ధార్మిక ప్రవచన కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆచార్య భగవంత్ విమలసాగర్ సూరీశ్వర్‌జీ మహారాజ్ సాహెబ్ సాన్నిధ్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జైన తీర్థంకరుల బోధనలు మానవ జీవితాన్ని ఆత్మశుద్ధి, సంయమనం, కరుణ, సేవా భావాల వైపు నడిపిస్తాయని గవర్నర్ అన్నారు. నిజమైన ధర్మం కేవలం ఆచారాలు, సంప్రదాయాలకు పరిమితం



కాదని, అది మన ఆలోచనలు, ఆచరణ, సమాజం పట్ల బాధ్యత, ప్రజాసేవలో ప్రతిఫలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అహింస ప్రతి జీవిపై కరుణను, అపరిగ్రహం ప్రకృతి సంపదను బాధ్యతగా వినియోగించడాన్ని, అనేకాంతవాదం భిన్నాభిప్రాయాలను గౌరవించడాన్ని బోధిస్తాయని పేర్కొన్నారు. ఈ విలువలు భారతీయ ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. పర్యుషణ పర్వం అందించే ఆత్మపరిశీలన, క్షమాభావ సందేశం సమాజానికి ఆదర్శప్రాయమని గవర్నర్ పేర్కొన్నారు. ‘మిచ్ఛామి దుక్కడమ్’ అనేది కేవలం క్షమాపణ కోరే పదం కాదని, అహంకారాన్ని అధిగమించి పరస్పర క్షమ, ఆత్మపరిశుద్ధత వైపు నడిపించే మహోన్నత ఆధ్యాత్మిక సందేశమని వివరించారు. జీవదయ, సేవ, పరోపకారాన్ని జీవన విధానంగా స్వీకరించిన జైన సమాజం విద్య, వైద్యం, వాణిజ్యం, సేవా రంగాల్లో దేశ నిర్మాణానికి విశిష్టమైన సేవలు అందిస్తోందని గవర్నర్ ప్రశంసించారు. యువత తీర్థంకరుల విలువలను తమ జీవితాల్లో ఆచరిస్తూ ప్రకృతి పరిరక్షణ, మానవ సేవ, దేశ ప్రగతిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆచార్య భగవంత్ శ్రీ విమలసాగర్ సూరీశ్వర్‌జీ మహారాజ్ సాహెబ్, పూజ్య మునివృందం, సంఘం పదాధికారులు, కల్యాణకారి తపాగచ్ఛ్ వర్షావాస్ సమితి సభ్యులు, పలువురు ధర్మప్రేమికులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది

## ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు..

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :
కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలున్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే..గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరుల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్ లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,
ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు అవి వ్యవసాయం, వ్యాపారం చెప్పారు. మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారని గుర్తు చేశారు. జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యనే అని గుర్తు చేశారు. రోశయ్యకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సీఎం అన్నారు. శాసనమండలిలో దూకుడుగా తాను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని ఆశీర్వదించారని సీఎం చెప్పారు.

**నన్ను ముందు గుర్తించింది రోశయ్య..**

రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు






కాదు.. రోశయ్య చురకలు వేసేవారని, రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారని సీఎం అన్నారు.
నాలుగు దశాబ్దాల క్రితమే తాను హైదరాబాద్‌కు వచ్చాను.. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్నారని సీఎం గుర్తు చేశారు. ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారని, ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ అని, ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరన్నారు. భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అని సీఎం కొనియాడారు. ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని, పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని సీఎం చెప్పారు. దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారని సీఎం గుర్తు చేశారు.

**ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు..**

పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందని, తాను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తానని సీఎం తెలిపారు. ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి, కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించమమ్మారు. ఆర్యవైశ్యులకు ముందు చూపు, జాగ్రత్త వాళ్ల డీఎన్ఏలోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ఎమ్మెల్యే లు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బండారి లక్ష్మారెడ్డి ,ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగా రెడ్డి, నవీన్ యాదవ్, ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ ఎంపీ మధు యాష్కీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పేట్రేగిపోతున్న ఎక్సైజ్ కమిషనర్ అవినీతి అక్రమాలు

## ప్రభుత్వ నిబంధనలకు పాతర... కాసులు ఇచ్చిన వారికి పోస్టింగ్స్

**-గంజాయి కేసులోనూ కమీషనర్ నాటకాలు...!**
**-కోటి రూపాయలిస్తే కోర్టును మోసం చేసిన వారిని కాపాడటమేనా?**
**-ఒక్క గంజాయి కేసు.. పంచనామా ఫోర్జరీలు.. కోట్ల రూపాయల బదలాయింపు**
**-ఈగల్ టీంలు పెట్టినా.. ఈ అవినీతి రాబందుల నుంచి రక్షణ ఏదీ?**
**- ఎక్సైజ్ కమిషనర్ తీరుపై రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:
ఇటీవల ఎక్సైజ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచాల మాట్లాడుతూ, రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తీవ్ర అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతని అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆయనను రాష్ట్రం నుంచి సాగనంపాలని డిమాండ్ చేశారు.
ఇటీవల జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ , డబ్బులు ఇచ్చిన వారికే మంచి పోస్టింగ్స్ ఇచ్చారని విమర్శించారు. ఆయా పోస్టులను ఒక్కో పోస్టుకు రూ. 30 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన ఆరోపించారు. ఈ అవినీతి బాగోతంలో కమిషనర్ తో పాటు మంత్రి సహాయకులు, గతంలో పనిచేసిన



కొందరు ఉన్నతాధికారులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి రూ.కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. దీంతోపాటు ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఏసీ ఎన్ఫోర్స్ మెంట్ ఒక గంజాయి కేసును పట్టుకొని పంచనామా రిపోర్టుతో సహా ఇద్దరు నిందితులను సీఐకి అప్పగిస్తే, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన పంచనామాను సీఐ చింపేసి, ఇద్దరు నిందితుల్లో ఒక్కరినే చూపించి అధికారుల సంతకాలను తానే ఫోర్జరీ చేసి కోర్టుకు నివేదించారని పేర్కొన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ విచారణ జరిపి కమిషనర్ కి రిపోర్టు చేస్తే కంటితుడుపు చర్యగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను అటాచ్ చేయడంతో పాటు సీఐని, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కూడా సీఐని డిస్మిస్ చేయకుండా కమిషనర్ దాదాపు రూ. కోటి లంచం తీసుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందన్నారు.
ఫోర్జరీ సంతకాలు చేసిన సీఐపై ఎందుకు ఫోర్జరీ కేసు నమోదు చేయలేదని రాచాల ప్రశ్నించారు. ఈమె గతంలో కూడా పట్టుకున్న గంజాయిని తక్కువగా చూపించి మిగిలిన గంజాయిని అమ్ముకుని రూ.కోట్లు దండుకున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు.
ఒకవైపు ప్రభుత్వం ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేసి డ్రగ్స్ నివారణ చర్యల కోసం కృషి చేస్తుంటే... ఇలాంటి అవినీతి రాబందుల నుంచి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించిన అవినీతి అధికారులను కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారని ఆయన నిలదీశారు. ఎక్సైజ్ అధికారుల అవినీతి బాగోతానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమవద్ద ఉన్నాయని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విజిలెన్స్ డిజీ ను కలిసి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని, అంతేకాకుండా రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న కమిషనర్ హరికిరణ్ ను తిరిగి ఆంధ్ర ప్రాంతానికి సాగనంపే వరకు బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం సాగిస్తోందని స్పష్టం చేశారు. మరి ఎక్సైజ్ శాఖలో ఇంత జరుగుతున్న కూడా సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఇదంతా మంత్రికి తెలిసి జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు వివి గౌడ్, మహేందర్ నాయుడు, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, కృష్ణప్రసాద్, శ్రీధర్, సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## బి స్మార్ట్ బీబీనగర్ మండల అధ్యక్షులుగా కోణార్క్ రావు

## నియామక పత్రం అందించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 13(ట్రైనెట్ న్యూస్):**
బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్లో మండల నూతన కమిటీ అధ్యక్షులుగా ఆకుల కోణార్కరావు ప్రధాన కార్యదర్శిగా కాశీ విశ్వనాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని వారికి అండగా ఉండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికైన మండల అధ్యక్షులు మాట్లాడుతు నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలల సమర్థవంతంగా నిర్వహించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి చిట్టిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల బసవ రెడ్డి ,జిల్లా కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, వివిధ పాఠశాల కరెస్పాండంట్లు మల్లగారి శ్రీనివాస్,సత్యనారాయణ, మల్లేశం, శ్రీనివాసులు, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## మోటాకోండూర్ లో గణేష్ మండపాల నిర్వహకులతో

## పోలీసు శాఖ సమన్వయ సమావేశం



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో రెవెన్యూ మరియు విద్యుత్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు మరియు గణేష్ పండగ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాము అని మోటకొండూరు ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్,తహసీల్దార్, విద్యుత్ శాఖ ఏఈ,మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు మరియు నిర్వాహకులు హాజరయ్యారు. అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు అందించారు.

## భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా ప్రధాన కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను భక్తులకు అందిస్తూ, వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు సూచించారు.
ఈ సందర్భంగా హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టుమత్తు వెంకటేష్ గుప్తా తొలి మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించారు. గరుడ ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ప్రోత్సహించారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని, నీటి వనరులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.

## పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించాలి-

## ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**
వినాయక చతుర్థి వేడుకలను పర్యావరణ అనుకూల పద్ధతిలో నిర్వహించుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య వినాయక భక్తులకు పిలుపునిచ్చారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రుల్లో విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ప్రతి కార్యక్రమాన్ని పర్యావరణ హితంగా నిర్వహించాలని కోరారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి భారతీయ సంప్రదాయాలను పరిరక్షించాలని, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ భక్తి పాటలు, భజనలతో నవరాత్రులను కొనసాగించేలా మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
సాధ్యమైనంత వరకు ఇంటివద్దే నిమజ్జనం చేసుకునేలా ప్రణాళిక చేసుకోవాలని రంగయ్య సూచించారు. భక్తి తత్వానికి విరుద్ధంగా నిమజ్జనం పేరుతో చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను కాలుష్యం చేయవద్దని కోరారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా ప్రభుత్వం కూడా తగిన చర్యలు చేపట్టాలని, భక్తులు, మంటపాల నిర్వాహకులు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసి పర్యావరణ హిత వినాయక నవరాత్రులకు కృషి చేయాలని ఆయన కోరారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం లో మట్టి వినాయకులు పంచడం కార్యక్రమం జరిగింది

## ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పూజించాలని కోరారు




**హైదరాబాద్ ప్రైవేట్ న్యూస్ సెప్టెంబర్ 13/0/2026**





ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని పోచమ్మ దేవాలయం వద్ద సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆడం సంతోష్ కుమార్ ముఖ్య అతిధి వచ్చి మట్టి వినాయక విగ్రహాలులి పంచడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు ఈ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్, మరియు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అఫీషియల్ స్పోకెన్ పర్సన్ శ్రీమతి( శిల్పచారి,) కాంగ్రెస్ పార్టీడివిజన్ప్రెసిడెంట్ బెన్నఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## కోడళ్ల కోసం పరితపిస్తున్న పేరెంట్స్.. అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
ప్రస్తుత పరిస్థితి
కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్...అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!! కొడుకుకు ముప్పై ఏళ్ల లోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది. ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి పెళ్లి కాని ప్రసాదులు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడడంతో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రేజ్యూం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు. అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమెను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడంతో పెళ్ళి కొడుకులు క్యూ కడుతున్నారు. వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల నుంచి పదెకరాల పొలం ఉండాలి. హైదరాబాద్ లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి. అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి. పెద్ద వివాహ వేదికలో వెయ్యి మందికి భోజనం పెట్టాలి అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలన్న ప్రధాన డిమాండ్లను తలవొగ్గి పెళ్లి పీటల మీదకు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక సహజీవన వ్యవస్థగా మారిపోతుందా అనే భయం విద్యాధికులు, సంప్రదాయ వాదులకు పట్టుకుంది. ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం. మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు...కావాల్సిన కాస్మెటిక్స్... మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్ లోకి వెళ్లి పోతున్న అమ్మాయిలు...పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచంలో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాట జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ధ్యాస ఎందుకుంటుంది?!.. దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గురో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, “పెళ్లి చేసుకొని వాడు చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్” అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి మంచి వాడా చెడ్డవాడ అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో ఎర్రర్ కోసం వెతుకుతున్న ఈ తరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపునకు లోనవుతుంది. కులం చెడ్డ సుఖం దక్కాలనే పెద్దల మాట పెడచెవిన పెట్టి, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిష్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు – మనవరాళ్లు కావాలనుకునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి. 2024 లో యువతుల పెళ్లి సందడి ముప్పై ఏళ్ళు దాటుతుంది అంటే అమ్మాయిల్లో పెళ్లి ధ్యాస కన్నా సంపాదన ధ్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది.! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు. అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి. ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళు ళ్ళ మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తల్లితండ్రులు మొదటి కారణం కాగా పిల్లవాడు సెటిల్ కాలేదు...అని అబ్బాయి ఆదాయంపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు కోటి ఆశలు తల్లి దండ్రులకు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక...చిక్కి శల్యమైన పోరన్ని ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది?. ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి ఆయనలా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు. కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు!
ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరాళ్ళు ఎక్కువవుతున్నాయి. పెళ్లయిన ఆర్నెళ్ళకే వేరు కాపురం పెట్టి, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది. వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్ లో ఓల్డ్ ఏజ్ పేరంట్స్ ఉంటున్నారు. పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదనతో కుమిలి పోతున్నారు. ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో పేరెంట్స్ బాధ వర్ణనాతీతం ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక వృద్ధ పక్షులు ఒకరికి ఒకరై ఓదార్చు కుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదిరి చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది.! నాలుగు రోజులు పెద్ద కొడుకు...నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు – కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక....అటు పిల్లలు ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని భార్యభర్తలు ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు.! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ – ఆప్యాయతతో కోరుకుంటారు. చాలా సందర్భాలు వాళ్లకు అది దూరం అవుతుంది. మన ‘ఆధునిక సమాజంలో అత్త మామలు అడ్జెస్ట్ కాలేక పోతున్నారు. ఇదీ చాదస్తం అనే కన్నా ప్రేమ ఎక్కువవడం అంటే కరెక్ట్! భారతదేశంలోని కొంతమంది కోడళ్లు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక సమస్యలు దీని వల్లే తలెత్తుతున్నాయి. అత్త పెత్తనం కోడలు సహించదు. తన కోడలు తన చెప్పు చేతల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లి తన కూతురు మాత్రం స్వేచ్ఛ లేదు అని ఆరాట పడుతుంది. మహిళల్లో ఈ ద్వంద వైఖరి వల్లే కోడళ్ళు శాడిస్ట్ లుగా తయారవుతున్నారు.
అత్తమామలతో జీవించడం వాళ్లకు పెద్ద సవాలు గా అనిపిస్తుంది. ఈ తప్పుడు భావాలు అనాదిగా ఉంటూనే ఉన్నాయి. కోడలు బిడ్డ కాదు..అల్లుడు కొడుకు కాదు. అనే మైండ్ సెట్ ఇంకా వందేళు అయినా మారేట్టు లేదు! అత్తగారి – కోడలు మధ్య సంబంధం నిజానికి అందంగా ఉండాలి... కానీ తరచుగా వారి మధ్య ఘర్షణ వాతావరణం, ఆధిపత్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఈ తప్పుడు భావాలు ఇద్దరి మధ్య మంచితనాన్ని నాశనం చేస్తున్నాయి. బహుశా, అత్తమామల జోక్యం, కొడుకు పై పెత్తనం వల్ల తాను స్వాతంత్ర్యం కొల్పోతున్నాననే అభద్రత భావంలో కోడలు ఉంటుంది. ఆ భయాలను ఆమె తల్లి దండ్రులు ఎక్కువ చేయడం వల్ల ఇంట్లో అశాంతి ఎక్కువవుతుంది. తన కుమార్తె తన అత్తమామలతో సుఖంగా జీవించాలని కోరుకునే తల్లి దండ్రులు ఉంటే ఇలాంటి అపశృతులు రావు. కూతురికి ఒక న్యాయం కోడలికి ఒక న్యాయం ఉండాలని కోరుకోవడం వల్లే ఈ అశాంతి!!ఒక కోడలు మరియు ఆమె అత్తగారి మధ్య ఏర్పడే సమస్యలు ‘పోటీ’ పడుతుంటాయి! ఇది వివాహ వ్యవస్థలో చాలా సమస్యలను కలిగిస్తుంది! తల్లి మరియు భార్య ఇద్దరి మధ్య కొడుకు నలిగి పోతాడు. తల్లి కన్నా పెళ్ళమే బెల్లం అనుకున్న మరుక్షణం కొడుకు ఇంటి వైపు తల్లి చూడదు!! అటు తల్లి ఇటు పెళ్ళాం మధ్య మానసిక వేదనకు గురయ్యే పుత్ర రత్నాలు కూడా కోకొల్లలు!!
ఈ ఇంటికి నేను మొదటి కోడలును అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది. 35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను. అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది. దానికి చూసుకోవడానికి కోడలుకు ఇంటి బాధ్యత అప్పగించేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళ మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి. ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు. కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు. ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం,కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి. మనవలతో అడుకొనివ్వని కోడళ్ళు. ఆతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది! కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు. చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు. పూజలు పునస్కారాలు లేకుండా, స్నానం ఆచరించకుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ పనితీరు వంట బట్టలేక ఏదైనా మాట అత్త గారు అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూంలో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లి పై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తే హై-సెక్యూరిటీ జైలులో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది. అత్త ‘నియమాలు’ కొడలుకు నచ్చవు. కోడలు తీరు అత్తకు నచ్చదు. పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందో
అత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ! వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం., ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళ్ళు చేస్తారు. తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమగా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది. మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు. కానీ వంటింట్లో ఏదో దోచుకుపోతుంది అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు. కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది! భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి. కానీ ఈ తరం కోడళ్ళ లో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది.
అంటున్న గోదల శ్రీనివాస రెడ్డి.

## పనులు చేయకుండానే బిల్లులు క్లెయిమ్

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**
జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగంలో అక్రమాలు రోజురోజుకూ పరాకాష్టకు చేరుతున్నాయి. ఒకవైపు బల్దియా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంటే, మరోవైపు కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధుల మళ్లింపునకు పాల్పడుతున్నారు. పనులు చేయకుండానే బిల్లులు క్లెయిమ్ చేయడం, ఒకే పనికి రెండుసార్లు చెల్లింపులు జరపడమే తాజాగా వెలుగుచూసింది. ఈ వ్యవహారాలపై పలు ప్రజాసంఘాలు, నగరవాసులు ‘కమిషనర్ నిలదీస్తున్నారు.
ఆజంపురా పనులు ఓల్డ్ మలక్ పేట చార్మినార్ జోన్ పరిధిలోని వార్డు నెంబర్ 28 ఆజంపురాలో చేపడుతున్నట్లు చూపిస్తూ మంజూరు చేసిన బాక్స్ డ్రెయిన్ పనులను వార్డు నెంబర్ 26 ఓల్డ్ మలక్ పేట లో చేపట్టి, బిల్లులు క్లెయిమ్ చేసిన అక్రమాలు బహిర్గతం అయింది. దీనిపై
జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలంటూ చార్మినార్ ఇంజినీరింగ్ వింగ్ కు విజిలెన్స్ అధికారులు లేఖ రాశారు. గతంలో ఐఎస్ సదన్ డివిజన్లో రూ.10 లక్షల రోడ్డు పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేయగా, నాటి కమిషనర్ విచారణ జరిపించి ఒక ఇంజినీరన్ను సస్పెండ్ చేయడమే కాక, మరొకరిని తొలగించి కాంట్రాక్టర్పై క్రిమినల్ కేసు నమోదు




చేశారు. అయితే, ప్రస్తుత అక్రమాలపై అలాంటి కఠిన చర్యలు కొరవడ్డాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవలే ఫైనాన్షియల్ అడ్వైజరీ వింగ్లో ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించిన వ్యవహారం కలకలం రేపింది. దాదాపు రూ.100 కోట్ల వరకు డబుల్ బిల్లుల చెల్లింపులు జరిగినట్లు ప్రచారం జరగగా, డబుల్ చెల్లింపులు జరిగిన మాట వాస్తవమేనని కమిషనర్
అంగీకరించినట్లు విశ్వసనీయ సమాచారం..ఈ భారీ స్కాంలో ఫైనాన్షియల్ అడ్వైజర్ను మాతృశాఖకు సరెండర్ చేయడంతోనే సరిపెట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐఎస్ సదన్ ఘటన మాదిరిగా బాధ్యుల నుంచి నిధుల రికవరీకి ఆదేశించకపోవడం, క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడంపై
పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పనుల నాణ్యతను తనిఖీ చేయాల్సిన ‘క్వాలిటీ సెల్’ విభాగం జీహెచ్ఎంసీలో ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



సోమవారం ,సెప్టెంబర్,14, 2026
www.trinetnews.com

# సాంప్రదాయ భారతీయ కళలను ప్రోత్సహించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13:**
సాంప్రదాయ భారతీయ కళలను ప్రోత్సహించాలని ఎంజేఎఫ్, జోన్ చైర్‌పర్సన్ లయన్ డా. సంగిశెట్టి సత్యనారాయణ అన్నారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ సంయుక్త వి ఆధ్వర్యంలో కళార్చన పేరిట శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు ముసరాంబాగ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. సంగిశెట్టి సత్యనారాయణ పాల్గొని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అర్చన మిశ్రాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ కళల గొప్పతనాన్ని, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ వ్యవస్థాపకురాలు జ్యోతి శేఖర్ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు,



కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌డా. సాంబశివరావు, జీహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ డా. తిప్పర్తి యాదయ్య, ఆలయ చైర్మన్ వి. పూర్ణచందర్ రావు , గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ వ్యవస్థాపకురాలు డా. జ్యోతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి.



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నినాల జయ సూర్య కుటుంబ సమేతంగా ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ప్రదక్షిణలు అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలు ,శేష వస్త్రాన్ని సమర్పించారు

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**
రాష్ట్రంలోని ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో విఘ్నాలు తొలగి.. ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు చెప్పారు. వాడవాడలా గణేష్ మండపాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా నగర పోలీసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.




# అలరించిన భక్తి సంగీత కచేరీ







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 13:**
'గానమృత రాగ వాహిని' స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా భక్తి సంగీత కచేరీ ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత గురువు లక్ష్మీ కృష్ణప్రియ నిర్వహణలో కళాకారులు ప్రదర్శించిన పలు సంగీత కచేరీ అలరించాయి.

**మృదంగం:** సీతా మహాలక్ష్మివయోలిన్: వినయ్ కృష్ణ వాయిద్య సహకారాన్ని అందించారు.







# భరతనాట్య విదుషీమణి డా. వసుంధరా దొరస్వామికి "పద్మభూషణ్ గురు డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రదానం

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:**
అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భరతనాట్య వింతకమణి, నృత్య దర్శకురాలు, పరిశోధకురాలు డాక్టర్ వసుంధరా దొరస్వామికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'పద్మభూషణ్ గురు డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డ్'ను అందజేస్తున్నట్లు నటరాజ్ మ్యూజిక్ ఆండ్ డాన్స్ అకాడమీ (ఎన్ఎండీఏ) ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 26, 27 తేదీల్లో జరగనున్న అకాడమీ వార్షిక ప్రధాన ఉత్సవం 'వైశాఖి నృత్యోత్సవ్' భారతీయ నృత్యోత్సవంలో ఈ అవార్డును అధికారికంగా బహూకరించనున్నారు. బి.ఆర్. విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్ బత్తిని) చేత 2000 సంవత్సరంలో స్థాపించబడిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, యునెస్కో ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్లో అధికారిక పూర్వ సభ్యత్వం కలిగి ఉంది. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని చాటిచెప్పడానికి, జీవితాంతం ఈ సాంప్రదాయ కళారూపాలను పరిరక్షించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన దిగ్గజ కళాకారులను సత్కరించడానికి అకాడమీ ఈ 'వైశాఖి నృత్యోత్సవ్' వేడుకలను ఏర్పాటు చేసింది. మైసూరుకు చెందిన డాక్టర్ వసుంధరా దొరస్వామి, ఏడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన నృత్య ప్రయాణంతో శాస్త్రీయ నృత్య రంగంలో ప్రముఖ ధ్రువతారగా వెలుగుతున్నారు. అష్టాంగ విన్యాస యోగాను భరతనాట్యంతో అనుసంధానించడంలో ఆద్యురాలైన ఈమె, శ్రీ పట్టాభి జోయిస్ వద్ద కఠోర శిక్షణ పొందిన





అనంతరం ఈ రెండింటి సంబంధంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె రూపొందించిన 'పాంచాలి', 'గంగా లహరి', మరియు 'సామ వేద' వంటి ఒంటరి (సోలో) నృత్య రూపకాలు విశేష ప్రజాదరణతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. డాక్టర్ దొరస్వామి కళా ప్రయాణం సంగీత నాటక అకాడమీ అవార్డు, శంతల అవార్డు మరియు అమెరికాలోని బాయిస్సెల్లె (కెంటుకీ) గౌరవ పౌరసత్వం వంటి అనేకప్రతిష్టాత్మకపురస్కారాలతోఅలంకరించబడింది . పారిస్ లో జరిగిన యునెస్కో ప్రపంచ శాంతి సదస్సులో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రధాన వేదికలపై ఈమె ప్రదర్శనలు ఇచ్చారు. అంతేకాకుండా, యూనివర్సిటీ ఆఫ్ అలబామాలో విజిటింగ్ గెస్ట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తు, ప్రపంచవ్యాప్తంగా బోధనల ద్వారా కాబోయే తరాల నృత్యకారులను ఈమె తీర్చిదిద్దుతున్నారు.

ఈ సెప్టెంబరులో విశాఖపట్నంలో జరగబోయే వేడుకల్లో పాల్గొని, భారతీయ శాస్త్రీయ నృత్య రంగానికి డాక్టర్ వసుంధరా దొరస్వామి అందించిన అసమానమైన సేవలను, వారసత్వాన్ని గౌరవించాల్సిందిగా కళాభిమానులను, పరిశోధకులను, ప్రజలను అకాడమీ సాదరంగా ఆహ్వానిస్తోంది.

# విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం











**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:**
మాతృదేవో భవ పితృ దేవో భవ ఆచార్య దేవో భవ , తల్లి తండ్రి తరువాత గురువు కూడా దైవ సమానులు గా భావించాలని భారతీయ సంస్కృతి నేర్పిందని ప్రముఖులు పేర్కొన్నారు విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం అని వారు అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రాధా దేవి సిరిమువ్వల నృత్యాలయ నిర్వహణలో ప్రఖ్యాత నాట్య పండితులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ను రాధా దేవి తన శిష్య బృందం తో కలిసి గురు సత్కారం చేసారు ఆయనకు స్వర్ణ నరసింహ తలాటం, నర్తన సింహ బిరుదు ప్రదానం చేసారు అతిథులు గా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత రఘురామ్ ప్రముఖ నటి కృష్ణ వేణి దర్శక నిర్మాత సత్యా రెడ్డి సినీ నటి వనితా రెడ్డి తెలుగు రికార్డ్స్ అధినేత వెంకటా చారి తదితరుల ప్రముఖులు మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ సంప్రదాయ నాట్య శైలి ప్రాచుర్యం కోసం విశేష కృషి చేసి రాధాదేవి వంటి వారిని నాట్య రంగానికి అందిస్తూ వున్నారని కొని యాడారు రాధా దేవి మాట్లాడుతూ ఆలయ నాట్యం యజ్ఞ నర్తనం పునర్జీవనం కోసం దుర్గా ప్రసాద్ అవిరళ కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సుమారు రెండు వందల పైగా కళా కారిణి లు ఆలయ నృత్యం పేరిణి తాండవం ఆంధ్ర లాస్యం కూచిపూడి భరత నాట్య అంశాలు మనోహరం గా నర్తించారు

# రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ గణేశ కృష్ణ నర్తనం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 13:**
కృష్ణాష్టమి మరియు వినాయక చవితి సందర్భంగా రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో "శ్రీ గణేశ కృష్ణ నర్తనం" కార్యక్రమాన్ని నేడు చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాగ రంజని గారు, బాపి రాజు గారు భక్తి గీతాలను ఆలపించగా, అకాడమీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, శ్రీగణేశుడి దివ్య కథాంశాలను ప్రతిబింబించే అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి సినీ నటుడు కిరణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాగ రంజని గారు మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో విద్యార్థులు ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా అనేక ఆకర్షణలకు లోనవుతున్నారు. విద్యతో పాటు శాస్త్రీయ నృత్యాన్ని కూడా క్రమశిక్షణ, అంకితభావంతో అభ్యసించాలి. నృత్యం ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచుతుంది" అని అన్నారు.



Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136